
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
జగిత్యాల
శనివారం | 5-8-2017

ఆలయాల్లో శ్రావణ సందడి

- ధర్మపురిలో భక్తుల రద్దీ
- వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమ పూజలు
- జగిత్యాల అభయాంజనేయస్వామి ఆలయంలో కరెన్సీ నోట్లతో ప్రత్యేక అలంకరణ

20

\- ధర్మపురి/జగిత్యాల టౌన్



జాడలేని వర్షాలు



ఖరీఫ్ ఆరంభంలో ఆశాజనకంగా వర్షాలు కురవడంతో అన్నదాతలు గంపెడాశలతో సాగుకు సన్నద్ధమయ్యారు. పక్షం రోజులుగా చినుకు జాడ లేకపోవడంతో లబోదిబోమంటున్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగుకు ఉపక్రమిస్తే సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 60 శాతం మేర పంటలు సాగు చేశారు. ప్రభుత్వం 24 గంటల పాటు కరెంట్ ఇస్తున్నా బావుల్లో నీరు లేకపోవడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. చాలా చోట్ల మొక్కజొన్న, పత్తి వాడిపోతున్నాయి. నీరు లేక నారు మడులు ముదిరిపోతున్నాయి. నాట్లు వేసిన వరిపొలం నెర్రలుబారుతోంది. జిల్లాలో ఈ ఏడాది లక్షా24వేల238 హెక్టార్లలో పంటలు సాగు చేస్తారని అధికారులు అంచనాలు వేసినా 70,139 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయి.


- వర్షాభావంతో సాగుకు నోచుకోని భూములు
- ఎండిపోతున్న పంటలు
- లబోదిబోమంటున్న అన్నదాతలు
- వర్షాలు కురవకపోతే ఆగమ్యగోచరమే...
- జిల్లాలో దయనీయంగా అన్నదాత పరిస్థితి

మధ్య పేజీల్లో

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల



ధర్మపురిలో ఎండిపోయిన వరి నారు



ఇబ్రహీంపట్నం మండలం బండలింగాపూర్‌లో ఎండుతున్న మొక్కజొన్న

రైతు బజారుకు మోక్షం

9

\- జగిత్యాల టౌన్

- బల్దియాకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- అమ్మకందారుల వివరాలు సేకరిస్తున్న అధికారులు
- కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు



బీదర్ టు జగిత్యాల.. వయా జన్నారం

- దొంగచాటుగా జగిత్యాలకు గుట్కా సరఫరా
- జిల్లాలో వారానికి రూ.50 లక్షల విలువ చేసే వ్యాపారం
- పోలీసుల నిఘా..పట్టుబడిన ముఠా
- నలుగురి అరెస్టు, రూ.3.49 లక్షల నగదు స్వాధీనం
- రూ.2 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్ల పట్టివేత
- రెండు వాహనాల సీజ్



సీజ్ చేసిన వాహనాలు

7

■ ఆంధ్రజ్యోతి, జగిత్యాల



కేసీఆర్..ఓ పిచ్చి తుగ్లక్

- మెడికల్ కళాశాలకు సీఎం ఇచ్చిన హామీ నెరవేరకనే ఆమరణ దీక్ష
- మంత్రి ఈటల రాజేందర్ రాజీనామా చేయాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్

9

◆ మల్యాల

గల్ఫ్ బాధితులకు అండగా ' గల్ఫ్ సెల్ '

● బీ రాజేశ్వర్‌రావు,
గల్ఫ్ సెల్ జిల్లా ఇన్‌ఛార్జి, రాజన్న సిరిసిల్ల



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో గల్ఫ్ బాధితులకు న్యాయం చేసేందుకు పోలీ స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గల్ఫ్ సెల్‌ను ఏర్పాటు చేశామని జిల్లా గల్ఫ్‌సెల్ ఇన్‌ఛార్జి బీ రాజేశ్వర్‌రావు తెలిపారు. "జిల్లా ఏర్పడిన తర్వాత 27 గల్ఫ్ కేసులు నమోదు చేసి 77 మంది గల్ఫ్ ఏజెంట్లను బైండోవర్ చేయడంతో పాటు ఐదుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశాం. గల్ఫ్ సెల్‌కు వస్తున్న ఫిర్యాదులను ఎప్పటిక ప్పుడు పరిష్క రిస్తున్నాం. ఇటీవల దుబా య్ నుంచి ఓ బాధితుడు ఫోన్ చేసి ఏజెంట్ వల్ల మోసపోయి కష్టాలను అనుభవిస్తున్నట్లు తెలిపితను ఉండే ప్రాంతంతో పాటు వీడియోలు ఏజెంట్ అడ్రస్ పంపించాడు. దీంతో ఏజెం ట్లను రప్పించి దుబాయ్‌లో ఉన్న బాధితునికి న్యాయం చేయా లని ఆదేశించాం. జిల్లాతో పాటు గల్ఫ్‌లో ఏజెంట్ల చేతులో మోసపోయి కష్టాలుఅనుభవిస్తున్నవారు 9440795887కు ఫోన్ చేయడంతో పాటు వాట్సాప్‌కు మెస్సేజ్‌లు పంపిస్తే న్యాయం చేస్తాం" అని రాజేశ్వర్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : మోసాలపైఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

అధికారి : రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల్ఫ్ మోసాలను గుర్తించి, ఏజెంట్ల చేతుల్లో మోసపోయిన వారి వివరాలు సేకరించి, ఏజెంట్ల వారీగా కేసులు నమోదు చేశాం. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 27 గల్ఫ్ కేసులు నమోదు చేయడంతో పాటు 77 మంది గల్ఫ్ ఏజెంట్లను బైండోవర్ చేయడమే కాకుండా నకిలీ వీసాలు తయారు చేస్తున్న ఐదుగురిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశాం.

ఆంధ్రజ్యోతి : బాధితులకు ఏవిధంగా న్యాయం జరుగుతోంది..?

అధికారి : గల్ఫ్ కేసులను గుర్తించిన ఎస్పీ విశ్వజిత్ కంపాటి గల్ఫ్ బాధితులకు న్యాయంచేయాలని ఆదేశాలతో సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో గల్ఫ్ సెల్ ఏర్పాటు చేశాం. ఈ జిల్లాతో పాటు గల్ఫ్‌కు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోయిన వారికి కూడా న్యాయం చేస్తుంది. ఇటీవల దుబాయ్ దేశానికి వెళ్లి ఏజెంట్ చేతిలో మోసపోయి పనులు లేక అవస్థలు పడుతున్న ఓ వ్యక్తి గల్ఫ్ సెల్‌కు సమాచారం ఇవ్వడంతో పాటు వాట్సాప్ వీడియోలు, ఏజెంట్ అడ్రస్ పంపించడంతో ఏజెంట్‌ను రప్పించి కౌన్సెలింగ్ చే శాం. దుబాయ్‌లోని బాధితుడికి న్యాయం చేయాలని ఆదేశించాం.

ఆంధ్రజ్యోతి : ఎటువంటి సేవలు అందిస్తున్నారు...?

అధికారి : జీవనోపాధి కోసం లక్షల రూపాయలు ఏజెంట్లకు ఇచ్చి మోసపోయిన బాధితులు పోలీస్ స్టేషన్‌లలో గానీ గల్ఫ్ సెల్‌లో గానీ ఫిర్యాదులు చేయమంటున్నాం. గల్ఫ్ ఏజెంట్‌లను రప్పించి వారు అందించే వీసాలపై ఎంక్వైరీ చేయడంతో పాటు గల్ఫ్‌లో ఉన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి పంపిన వీసా ఒరిజినలా, నకిలీదా అని గుర్తిస్తున్నాం. ఇప్పటి వరకు 30 మంది బాధితులు గల్ఫ్ వెళ్లేందుకు ఏజెంట్లను సంప్రదించడంతో పాటు వారు ఇచ్చిన వీసాలను మాకు ఇవ్వడంతో పరిశీలించాం. అందులో నకిలీ వీసాలను గుర్తించి ఏజెంట్లపై కేసులు కూడా నమోదు చేశాం.

దీపం సిలిండర్లు ఇలా పొందవచ్చు...



సిరిసిల్ల రూరల్ : ఇంటింటా గ్యాస్ పొయ్యి ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'దీపం' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో కనెక్షన్లను ఇకనుంచి లబ్ధిదారులు సులభంగా పొందవచ్చు. దీపం పథకం కింద లబ్ధిదారుల ఎంపిక గతంతో కష్టంగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం నిబంధన లను సడలించడంతో సులభంగా మారిపోయింది. గతంలో గ్రామాల్లో గ్రామసభలు పెట్టి మండల పరిషత్ అధి కారులు లబ్ధిదారులను ఎంపిక చేసేవారు. ఈ ఎంపికలో అవకతవకలు జరగడాన్ని గుర్తించిన ప్రభుత్వం లబ్ధిదారులు నేరుగా దరఖాస్తు చేసుకునే విధంగా దీపం పథకం కోసం కొన్ని మార్పులు చేసింది. రెవెన్యూ, పౌర సరఫరాలశాఖ లకు అనుసంధానం చేసింది. దీపం పథకానికి అర్హులైన గ్రామీణ ప్రాంత ప్రజలు ఆధారాలతో రెవెన్యూ కార్యాల యంలో దరఖాస్తులు చేసుకోవాలి. పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది.

మీకోసం



లబ్ధిదారులు అందించాల్సినవి..



దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొందాల్సిన ప్రజలు సమీపంలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోగాని, మున్సిపల్ ఆఫీసులోగానీ.., గ్యాస్ ఏజెన్సీ దగ్గర కానీ దరఖాస్తులను ఉచితంగా పొందవచ్చు.. పూర్తి చేసిన దరఖాస్తులను ఆధార్‌కార్డు , రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో జతచేసి మండల తహశీల్దార్ కు గానీ, మున్సిపల్ కార్యాల యంలో కానీ దరఖాస్తులను అందజేయాలి. ఇలా వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు సర్వేలు చేపట్టి అర్హులకు దీపం పథకాన్ని వర్తింప చేస్తారు. ఆ తర్వాత అధికారులే ఆన్‌లైన్‌లో నమోదు చేసి మంజూరు చేసి అందిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

అదనంగా సిలిండర్ కావాలంటే 1400

దీపం పథకం కింద సిలిండర్ పొందిన లబ్ధిదారులు అదనంగా సిలిండర్ కావాలంటే మరో పథకంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రూ.1400 కడితే దీపం లబ్ధిదారు లకు అదనంగా మరో సిలిం డర్‌ను పొందవచ్చు. సింగిల్ సిలెండర్‌తో ఈ పథకం కావాల నుకునే వారు రూ.2 వేలు కడితే ఒక సిలిండర్ తో పాటు గ్యాస్ స్టవ్‌తో పాటు దాని అనుబంధ సామానును అధికారులు అందజేస్తారు.



దరఖాస్తులు చేసుకోవచ్చు

- సీ పద్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి

దీపం పథకం కోసం అర్హులైన లబ్ధిదారులు రెవెన్యూ, మున్సిపల్ కార్యాల యాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు చేసుకోవాలి. సర్వే చేసి వెంటనే అర్హులు గా ప్రకటించి సిలెండర్లను అందిస్తాం. గతంలోకంటే ఈసారి సిలెండర్ల మంజూరును పెంచాం. మంజూరైన లబ్ధిదారుడు రూ.2 వేలు చెల్లిస్తే నిండు సిలెండర్‌తోపాటు సామగ్రిని అందజేస్తాం.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

రాష్ట్రస్థాయి పోస్టుల భర్తీతో స్థానికులకు నష్టం

● దుమాల రాంనాథ్‌రెడ్డి, టీటీఎఫ్ సిరిసిల్ల మండల అధ్యక్షుడు

సిరిసిల్ల టౌన్ :ఉద్యోగ వ్యవస్థలో ప్రస్తుతం ఉన్న మూడంచెల విధానానికి బదులుగా రాష్ట్ర, జిల్లాస్థాయిలో రెండంచెల విధానమే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో వివిధ శాఖాధిపతుల అభిప్రాయాలు సేకరించాలి. రాష్ట్రస్థాయి పోస్టుల భర్తీ విషయంతో దీనివల్ల స్థానికులు నష్టపోయే ప్రమాదం ఉంది. జోనల్ వ్యవస్థను రద్దు చేయాలని తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ప్రభుత్వం మరింత లోతుగా అధ్యయనం చేయాలి. రాష్ట్రపతి ఉత్తర్వులతో ముడిపడి ఉన్న అంశం కావడంతో కేంద్రానికి డ్రాఫ్ట్‌ను పంపించే ముందు మరింత అప్రమ త్తంగా వ్యవహరించాలి. రాష్ట్రస్థాయి ఉద్యోగుల భర్తీకి లోకల్ రిజర్వేషన్ ఉండకపోవడంతో మొత్తం ఓపెన్ కోటాగానే పరిగణిస్తారు. తెలం గాణ ప్రభుత్వం ఇప్పుడు జోనల్‌స్థాయిని తొలగించి ఉద్యోగులకు జిల్లా, రాష్ట్రస్థాయి కేడరీ పోస్టులుగా పునర్ వ్యవస్థీకరించే పని పె ట్టుకుంది. రాష్ట్రంలో రెండే కేడర్‌లు ఉండడంతో కీలకమైన పో స్టులకు లోకల్ రిజర్వేషన్ వర్తించకుండా పోతోంది. తెలంగాణలోని నిరుద్యోగులకు అన్యాయం జరుగకుండా మార్గదర్శకాలు పొందు పరిచిన తర్వాతే జోనల్ వ్యవస్థపై తదుపరి చర్యలు తీసుకోవాలి.



ఉద్యోగి వాయిస్

రోడ్డు ప్రమాదంలో నాలుగు సబ్సిడీ గొర్రెల మృతి


మృతిచెందిన సబ్సిడీ గొర్రెలు

ఇబ్రహీంపట్నం: మండలంలోని మేడిపల్లి గ్రామశివారులో జాతీయ రహదారిపై నుంచి దాటుకుంటూ వెళుతున్న మేడిపల్లి గ్రామానికి చెందిన కొమ్ము మల్లయ్య గొర్రెల మందపై నుంచి నిజామాబాద్ వైపు నుంచి మెట్‌పల్లి వైపునకు వెళుతున్న పీబీ 12 వై 3700 నంబర్ గల లారీ దూసుకెళ్లింది. సంఘటనలో నాలుగు గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి. మరో రెండు తీవ్ర గాయాలపాలయ్యాయి. కాగా ఇటీవలే ప్రభుత్వం సబ్సిడీపై మల్లయ్యకు గొర్రెలను పంపిణీ చేసింది. సంఘటనలో 4 గొర్రెలు మృతిచెంది, మరో రెండు గాయాలపాలు కావడంతో సుమారు రూ. 45 వేల మేర నష్టపోయినట్లు బాధిత రైతు వాపోతున్నాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుతున్నాడు.

దాడి కేసులో ఐదుగురిపై కేసు నమోదు

జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలం టీఆర్‌నగర్ గ్రామంలో శుక్రవారం చిట్టి డబ్బుల విషయంలో చోటు చేసుకున్న వివాదంలో ఐదుగురిపై కేసు నమోదైంది. ఎస్సై కిరణ్ కుమార్ కథనం ప్రకారం టీఆర్‌నగర్ గ్రామానికి చెందిన బల్లాని గంగయ్య అతని భార్య సౌందర్య అక్కకు చెందిన చిట్టి డబ్బులు తీసుకుని తన సొంతానికి వాడుకున్నారు. గత కొన్ని రోజులుగా చిట్టి డబ్బుల విషయంలో అతని మామ ధనపు రమేష్, బల్లాని గంగయ్యల మధ్య వివాదం జరుగుతుంది. శుక్రవారం ధనపు రమేష్ గంగయ్య ఇంటికి వచ్చి చిట్టి డబ్బులు ఇవ్వాలని కోరగా కోపోద్రిక్తులైన గంగయ్య, వెంకటమ్మ, సారమ్మ, రవి, అంజమ్మలు మూకుమ్మడిగా రమేష్‌పై గొడ్డలితో దాడి చేసి గాయపరిచారు. సౌందర్య ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

'ప్రార్థనా మందిరాలు పచ్చదనంతో కళకళలాడాలి'

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ప్రతి ప్రార్థనా మందిరం పచ్చదనంతో కళకళలాడాలని కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని మసీదు కమిటీ అధ్యక్షుడు, సభ్యులతో సమావేశమయ్యారు. జిల్లాలో 214 మసీదులు ఉన్నాయని, ప్రతి మసీదు ఆవరణలో స్థలాల లభ్యత మేరకు హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 18న జిల్లా వ్యాప్తం గా అన్ని మసీదుల్లో 50 వేల మొక్కలు నాటేవిధంగా చర్యలు చేపడుతా మన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్, ముస్లిం కమిటీ అధ్యక్షుడు రియాజొద్దీన్, జుల్ఫేకర్, మీర్ ఖాజీం, ఎండీ ఆబిద్, జిల్లా మైనార్టీ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ మహ్మద్ అలీ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రూ.24,086 కోట్ల రుణాలకు ప్రణాళిక

- ఖరీఫ్, రబీ కోసం ముందుగానే రుణాలు విడుదల చేయాలి
- వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించాలి
- కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర పథకం కింద ప్రతి బ్యాంక్ విధిగా ఇద్దరికి రుణాలు అందించాలని, లీడ్ బ్యాంక్ మేనేజర్ దీనిపై శ్రద్ధ చూపాలని కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో అధికారులు, బ్యాంకర్లతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. తొలిసారిగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లా వార్షిక రుణ ప్రణాళిక మేరకు ప్రతి బ్యాంక్, ప్రతి శాఖ లక్ష్యాన్ని సాధించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో అందించాలని అన్నారు. 2017-18 సంవత్సరానికిగాను రూ.24,086 కోట్ల జిల్లా వార్షిక రుణ ప్రణాళిక డైరీని ఆవిష్కరించారు. జిల్లా వ్యవసాయక ప్రధాన జిల్లా అని, బ్యాంకర్లు రైతులకు పంట రుణాల విషయంలో ముందుండాలన్నారు. 2017-18 సంవత్సరానికిగాను బ్యాంక్‌వారీగా, శాఖలవారీగా లక్ష్యాన్ని ఇచ్చామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించాలన్నారు. జిల్లాలో రూ.784 కోట్ల పంట రుణాలకుగాను ఇప్పటివరకు రూ.240 కోట్లు పంపిణీ చేశామన్నారు. స్వయం సహాయక సంఘాలకు రూ.240 కోట్ల రుణ లక్ష్యం కాగా.. జూలై వరకు రూ.46.57 కోట్ల పంపిణీ జరిగిందన్నారు. షెడ్యూల్డ్ కులాల కార్యాచరణ ప్రణాళిక కింద 2015-16లో 903 యూనిట్లు పంపిణీ చేసినట్లు, 2016-17లో 791, 2017-18లో 761 యూనిట్లు మంజూరు చేశామని, గత మూడేళ్లలో దాదాపు 2500 ఎస్సీ కుటుంబాలకు ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 99,828 మంది రైతులకు పంట రుణమాఫీ కింద రూ.389.21 కోట్లు మంజూరు కాగా, ఇందులో రూ.1531 కోట్లు మాత్రమే రావాల్సి ఉందని, రూ.373.90 కోట్లు సంబందిత రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి బ్యాంక్, ప్రతి బ్రాంచ్ ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుని డిజిటల్ గ్రామంగా చేయాలన్నారు. రుణ అర్హత తప్పక పాటించాలని, రుణ అర్హత మేరకు ఏ పంటకు ఎంత మేరకు రుణం ఇవ్వచ్చో తప్పకుండా ఇవ్వాలన్నారు. ఖరీఫ్, రబీకి ఒకేసారి రుణం మంజూరు చేయాలని కోరారు. స్టాండెడ్ ఆఫ్ ఇండియా కింద ప్రతి బ్యాంక్ బ్రాంచ్ రెండు యూనిట్లు ఇవ్వాలని, సానుకూల దృకృథంతో బ్యాంక్‌లు వ్యవహరించాలని, పురోగతి లేనిదే ప్రభుత్వం నయా పైసా బ్యాంకుల్లో పెట్టమని కలెక్టర్ అన్నారు. నాబార్డు కింద రూ.1307 కోట్లు లక్ష్యంగా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. వరి రైతుకు ఎకరాకు రూ.40 వేల చొప్పున రుణం ఇవ్వవచ్చునని, పండ్ల తోటలకు బోర్‌వెల్, బావుల రీఛార్జ్‌లకు రుణ సౌకర్యం ఇవ్వొచ్చునని అన్నారు. నిబంధనల మేరకు పంట రుణాలు ఇచ్చి జిల్లా అభివృద్ధిలో బ్యాంక్‌లో భాగస్వామ్యం కావాలన్నారు. పక్షం రోజులకోసారి సమీక్షలు నిర్వహించుకుని ప్రతి సాధించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రాబ్యాంక్ ఏజీఎం నాంచారయ్య, పీడీ డీఆర్‌డీఏ అరుణశ్రీ, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట సుబ్బయ్య, జిల్లా సాంఘీక, సంక్షేమ అధికారి రాజేందర్, నూతన లీడ్ బ్యాంక్ మేనేజర్ గౌతమ్ లక్ష్మీనారాయణ, అన్ని బ్యాంక్‌ల మేనేజర్లు, వ్యవసాయి యాధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- జగిత్యాల ఖిల్లాను అందంగా తీర్చిదిద్దాలి
- కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం నుంచి జిల్లా వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణ చేయాలన్నారు. పతాకావిష్కరణలో లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పతాకావిష్కరణకు ఖిల్లాలో ఏర్పాటు చేయాలన్నారు. హరితహారం కింద నాటిన మొక్కలకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మైదానంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ప్రజలు అధిక సంఖ్యలో వస్తారని అన్నారు. వివిధ వర్గాలవారు కూర్చునే విధంగా బోర్డులు కూడా పెటాలని, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని, స్టాళ్ల ఏర్పాటు ఒక రోజు ముందుగానే పూర్తి కావాలన్నారు. ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలను సమర్పించాలన్నారు. భద్రతా ఏర్పాట్లను పటిష్ఠంగా చేయాలన్నారు. వేడుకల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి టి.శ్యాంప్రకాశ్, జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్, పీడీ డీఆర్‌డీఏ అరుణశ్రీ, జగిత్యాల డీఎస్పీ పి.కరుణాకర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాకతీయ కాలువకు నీటి విడుదల

మెట్‌పల్లి: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి అధికారులు నీటిని విడుదల చేయడంతో శుక్రవారం మెట్‌పల్లి కాకతీయ కాలువకు నీరు చేరుకుంది. ఇటీవల పలువురు ఆయకట్టు రైతులు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును కలిసి విన్నవించగా స్పందించిన ఆయన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించారు. నీరు చేరుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎండుతున్న పంటలను రక్షించుకోవడానికి కాకతీయ కాలువ నీరు ఉపయోగకరంగా ఉంటుందని అన్నదాతలు హర్షం ప్రకటిస్తున్నారు.

మెట్‌పల్లి గాయత్రి బ్యాంకులో అగ్ని ప్రమాదం

- రూ. 15 లక్షల ఆస్తి నష్టం

మెట్‌పల్లి: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో గల గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో శుక్రవారం తెల్లవారు జామున విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటనలో రూ. 15 లక్షల విలువ గల ఆస్తి నష్టం వాటిల్లింది. వివరాలు ఇలా ఉన్నాయి... గురువారం బ్యాంకు పనివేళలు ముగిసిన తదుపరి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎప్పటి మాదిరిగానే తాళాలు వేసి విధుల నుంచి వెళ్లిపోయారు. శంకర్ అనే సెక్యూరిటీ గార్డు మాత్రమే బ్యాంకు ప్రధాన గేటు వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం తెల్లవారు జామున బ్యాంకు కిటికీల్లోంచి పెద్ద ఎత్తున పొగలు రావడాన్ని సెక్యూరిటీ గార్డు శంకర్ గమనించాడు. వెంటనే సెల్‌ఫోన్ ద్వారా బ్యాంకు మేనేజర్ రవి కిరణ్‌కు సమాచారం చేరవేశాడు. దీంతో అప్రమత్తమైన బ్యాంకు మేనేజర్ రవికుమార్, అధికారులు హుటాహుటిన కార్యాలయం వద్దకు చేరుకొని తాళాలు తీసి పరిశీలించగా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల పలు వస్తువులు కాలిపోయినట్లు గుర్తించారు. వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి మంటలు, పొగలను ఆర్పివేశారు. సంఘటనలో బ్యాంకులోని వివిధ విభాగాలకు చెందిన కంప్యూటర్లు, ఏసీ పరికరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, సీలింగ్ ఫ్యాన్లు, విద్యుత్ బల్పులు, ఫ్యాన్లు కాలి బూడిదయ్యాయి. సంఘటనలో సుమారు రూ. 15 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు గాయత్రి బ్యాంకు సీఈఓ శ్రీనివాస్, మెట్‌పల్లి మేనేజర్ రవి కిరణ్‌లు తెలిపారు. కాగా ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మధ్యాహ్నం నుంచి బ్యాంకు లావాదేవీలను అధికారులు యధావిధిగా కొనసాగించారు. ఖాతాదారులు ఆందోళన చెందవద్దని, ఎలాంటి అసౌర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్, మేనేజర్ తెలిపారు.


షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయిన కంప్యూటర్లు


బ్యాంకులో కాలిపోయిన ఫర్నీచరు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గొల్లపల్లి : మల్లన్నపేట, పెగడపల్లి మండల సబ్-స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివే స్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సత్యానారాయణ శుక్రవారం తెలిపారు. 133 కేవీ విద్యుత్ లైన్‌కు మరమ్మతు పనులు నిర్వహిస్తున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయమేర్పడుతుందని దీనికి రైతులు, గృహవినియోగ దారులు సహకరించాలని ఏఈ ఒక ప్రకటనలో కోరారు.

మొక్కల పంపిణీ

వెల్గటూర్: స్తంభంపెల్లిలో శుక్రవారం సర్పంచ్ పొడేటి లక్ష్మి రవి మొక్కలు పంపిణీ చేశారు. కార్యదర్శి మారుతి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రావణ శుక్రవారం వేడుకలు

పెగడపల్లి: మండలంలో శుక్రవారం శ్రావణ శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మహిళలు మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి, వెంగళాయిపేట శివాంజనేయస్వామి, బతికపల్లిలోని మార్కండేయస్వామి, నామాపూర్, నంచర్ల, ఎల్లాపూర్, అయిత్‌పల్లి గ్రామాల్లోని సీతారామచంద్రస్వామి ఆలయాల్లో పూజాకార్యక్రమాలు నిర్వహించారు.


పెగడపల్లి శివాలయంలో మహిళల పూజలు

వరలక్ష్మివ్రతం ఆచరించి మహిళలు ఒకరికొకరు పసుపుకుంకుమలు ఇచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో అమ్మవార్లకు ఒడిబియ్యం పోశారు.

ఆలయాల్లో శ్రావణ సందడి

మల్యాల : శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని మండలంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అర్బన్ హౌజింగ్ కాలనీలో సరస్వతి ఆలయంలో కుంకుమపూజలు నిర్వహించారు. అలాగే మల్యాలలోని ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు జరిపారు. మహిళలు భక్తి శ్రద్దలతో శ్రీలక్ష్మీ దేవతను కొలిచారు.

కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

మల్యాల: కరీంనగర్-జగిత్యాల మార్గంలోని మల్యాల మండలం బల్వంతాపూర్ స్టేజీ సమీపంలో కరీంనగర్‌కు చెందిన ముసీన్ అనే వ్యక్తి స్విఫ్ట్ కారును వెనుకాల నుంచి వస్తున్న నిజామాబాద్-2 డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారు వెనుక భాగం దెబ్బతినగా ఎవరికి గాయాలు కాలేదు. బస్సు కారును ఢీకొనగా కారు ముందుగల ద్విచక్రవాహనంకు కారు తాకడంతో ద్విచక్రవాహనం కూడా రహదారిపై పడింది.

ఆర్థిక సహాయం అందచేత

కొడిమ్యాల: నాచుపెల్లి గ్రామానికి చెందిన రాయనవేని నర్సయ్య గత నెలలో సౌదీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. కొడిమ్యాల, నాచుపెల్లి గ్రామాలకు చెందిన సింగపూర్‌లో ఉంటున్నమిత్రులు 110 మంది కలిసి 30వేల రూపాయలను సింగాపూర్ నుంచి వచ్చిన గ్రామస్తుడైన గంద్ర సునీల్‌రావు ద్వారా బాధిత కుటుంబానికి అందించినట్లు బైరి రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రమోద్‌రావు. సమిరిశెట్టి సురేష్, దొంతరవేని దేవేందర్, ఉన్నారు.

బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామిరెడ్డి



గొల్లపల్లి : బీబీరాజ్ పల్లె గ్రామానికి చెందిన సరసాని స్వామిరెడ్డి బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులుగా శుక్రవారం నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఈర్తి మధుకర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎమ్మెల్యే వితరణ

మల్యాల: నిరుపేద యువతి వివాహానికి చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ బీరువాను వితరణ చేశారు. మల్యాల బీసీ కాలనీకి చెందిన చింతల సంగీత వివాహం ఈ నెల 16న నిశ్చయం కాగా ఆమె పేద కుటుంబం కావడంతో, వారి దీనస్థితిని టీఆర్ఎస్ మహిళ నాయకు రాలు, వార్డు సభ్యురాలు గాండ్ల జ్యోతి ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో తనవంతుగా ఎమ్మెల్యే 5వేల విలువ చేసే బీరువాను సమకూర్చారు. దీనిని కుటుంబ సభ్యులకు జ్యోతి, అందజేశారు. టీఆర్ఎస్ మీడియా ఇన్‌ఛార్జి వేణు, లక్ష్మి, రాజవ్వ, గౌతమిలు పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ వేడుకలు

కొడిమ్యాల: జూనియర్ కళాశాల, విజడమ్ పాఠశాల, పూడూర్ వివేకానంద ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆర్ఎస్సెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాఖీలను కట్టారు. ఆరెస్సెస్ మల్యాల ఖండ ధర్మజాగరణ ప్రముఖ్ గంగాచారి, కొడిమ్యాల ఉప ప్రముఖ్ ఆదిరెడ్డి, ప్రిన్సిపాల్ సంజీవయ్య అశోక్, హరికృష్ణ, సతీష్, రాజన్న, కార్తీక్ చంద్ర పాల్గొన్నారు.

మహిళా సంఘ భవనం ప్రారంభం

మల్యాల: ముత్యంపేట ఎస్సీ కాలనీలో నిర్మించిన సంఘ భవనాన్ని ఎంపీపీ శ్రీలత శుక్రవారం ప్రారంభించారు. మా జీ ఎంపీపీ ఆదిరెడ్డి, పోచయ్య, లక్ష్మణ్, పాల్గొన్నారు.

అడుగంటిన కొంపల్లె చెరువు

●నిలిచిన నీటి సరఫరా ●మల్యాల, కొడిమ్యాల మండలాలకు తాగునీటి ఇబ్బందులు

మల్యాల: కొండగట్టు పుణ్యక్షేత్రంతో పాటు మల్యాల, కొడిమ్యాల మండలాల్లోని దాదాపు 16 గ్రామాలకు రక్షిత తాగునీరందించే కొంపల్లె చెరువులో నీరు అడుగంటింది. శుక్రవారం నుంచి నీటి సరఫరా నిలిచి పోయింది. దీంతో ఆయా మండలాలతో పాటు కొండగట్టుకు నీటి సరఫరా నిలిచి ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. మల్యాల మండలం తాటిపెల్లి సీపీడబ్ల్యూఎస్ ద్వారా కొంపల్లె చెరువు నీటిని మల్యాల, కొడిమ్యాల మండలాలకు సరఫరా చేస్తారు. ఆయా మండలాలతో పాటు కొండగట్టు పుణ్యక్షేత్రానికి ఈ చెరువు నీరే ఆధారం. ఈ వేసవిలో కెనాల్ నీటితో చెరువు నింపడంతో సీపీడబ్ల్యూఎస్ నీటి సరఫరా ఇంత వరకు కొనసాగింది. వారం రోజుల క్రితం టీడీపీ నాయకులు అడుగంటిన చెరువును పరిశీలించి ఎస్సారెస్పీ నీటితో చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడంతో ఎస్సారెస్పీ నీరు రాకపోగా నీటి సరఫరా నిలిచి పోయింది. ఇప్పటికైనా పాలకులు పట్టించుకుని ఎస్సారెస్పీ నీటితో చెరువు నింపి నీటి సరఫరా పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.


పంప్‌హౌస్ వద్ద తేలిన పైపులు

ఎత్తి పోతల పనులు పరిశీలన


పనులను పరిశీలిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

ధర్మపురి: జైనా గ్రామంలో గల గోదావరి ఎత్తిపోతల పథకం పనులను శుక్రవారం ధర్మపురి దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అయ్యోరు రాజేష్ కలిసి పరిశీలించారు. 10.80 కోట్ల నిధులచే చేపట్టిన ఈ పనులు పూర్తి అయితే సుమారు వేయి ఎకరాల బీడు భూములు సాగులోకి వస్తాయి. చీఫ్ విప్, కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారంగా అక్కడ కొనసాగుతున్న ఇంటెక్ వెల్, జాక్‌వెల్, పంపు హౌస్, మెయిన్ పైప్ లైన్, డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ పనులను వారు పరిశీలించారు. ఆగస్టు 15 లోగా పనులు పూర్తి చేయించాలని చీఫ్ విప్ కొంత సామగ్రి అప్పగించడం వల్ల పనులు వెంటనే పూర్తి చేయించాలని వారు సంబంధిత కంట్రాక్టర్‌కు సూచించారు. ఎంపీటీసీ గాజుల కళావతి-సత్యనారాయణ, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ ఆసిఫ్, జైనా పీఏసీఎస్ చైర్మన్ సౌళ్ల నరేష్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు స్తంభంకాడి మహేష్ పాల్గొన్నారు.

పైపు లైన్ పనులు ప్రారంభం

ధర్మపురి: మండలంలోని తీగలధర్మారం గ్రామంలో మిషన్ భగరీథ పైపు లైన్ పనులను శుక్రవారం సర్పంచ్ పందిరి తిరుపతి, దొనూర్ ఎంపీటీసీ చిరుత సత్యవ్వ-మల్లేశం శుక్రవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో పైపు లైన్ నిర్మాణం, నల్లాక నెక్షన్, ఇతరత్రా పనుల కోసం 21.91 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు.పనులు పూర్తయితే తాగు నీటి సమస్య తీరు తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ వివేకా నంద, ఉపసర్పంచ్ నవ్యశ్రీ, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎర్రొల్ల చం ద్రయ్య, ఏఎంసీ పాలకవర్గ సభ్యులు పందిరి అశోక్, వెంకటేశ్వర్లు, సుధాకర్‌రావు, చంద్రయ్య, సత్యం, మల్లయ్య పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

గొల్లపల్లి : వైద్యారోగ్య శాఖ ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి నిధులతో అసుపత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ఉప వైద్యాధికారి డా. ముస్కు జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎంపీపీ సత్తవ్వహన్మాండ్లు అధ్యక్షతన అసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. 2017-18 ఆర్థిక సంవత్సర నిధులతో పరికరాలను కొనుగోలు చే సేందుకు తీర్మాణం ఆమోదించారు. 10న చేపట్టనున్న జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం, 17న ప్రారంభమయ్యే మీజిల్స్ రుబెల్లా వ్యాక్సినేషన్ పై సమీక్షా నిర్వహించారు. ఎంపీపీతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచ్ చెవులమద్ది అమ్మాయిహన్మాండ్లు, ఎంపీడీవో నర్సయ్య, ఇన్‌ఛార్జ్ వైద్యాధికారి డా. ఇందు, సీహెచ్‌వో జాయ్, ఫార్మాసిస్ట్ పెద్ది రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

దేవాలయంలో మొక్కల పంపిణీ

బుగ్గారం: గోపులాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో భక్తులకు చెట్లు పంపిణీ చేశారు. అనంతరం దేవాలయ ఆవరణలో 40మొక్కలు నాటారు. కార్యక్ర మంలో పోగుల లక్ష్మినారాయణ, సర్పంచ్ రామరావు, వార్డు సభ్యులు అనిల్ కుమార్, సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీ వాణిజ్య సెల్ జిల్లా కో కన్వీనర్‌గా సురేందర్

ధర్మపురి: బీజేపీ వాణిజ్య సెల్ జిల్లా కో కన్వీనర్‌గా పల్లెర్ల సురేందర్‌ను నియమించారు. బీజేపీ జిల్లా శాఖ అధ్యక్షులు బాజోజి భాస్కర్ శుక్రవారం ఆయనకు నియామకపు లేఖను అందించారు. ధర్మపురికి చెందిన సురేందర్ కొంత కాలంలో బీజేపీలో చురుకుగా పని చేస్తున్నారు. ధర్మపురి, జైనా గ్రామాలకు చెందిన చుంచుకాల కిషన్, బొమ్మకంటి శ్రీనివాస్, వేముల భా స్కర్‌లను బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు.

వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

పెగడపల్లి: వ్యవసాయ యంత్ర పరికరాలతో పాటు, పనిముట్లను రాయితీపై అందించేందుకు రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల ఏవో కరుణ తెలిపారు. మండలానికి ఆరు ట్రాక్టర్లు, ఒక మినీ ట్రాక్టర్, ట్రాక్టర్ నడిచే పరికరాలు 2, ప్లాంట్ స్ప్రేయర్లు 2, మొక్కజొన్న ఒలుచు యంత్రాలు 1, రోటోవేటర్లు 2, పవర్‌టిల్లర్ 1, తాటిపత్రిలు 455 మంజూరైనట్లు అవసరమున్న అర్హత గల రైతులు సంబంధిత ధృవపత్రాలతో మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మిగులు నిధులు రిటర్న్ చేయాలి


కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

వెల్గటూర్: బీఆర్‌జీఎఫ్ మిగులు నిధులు వెంటనే రిటర్న్ చే యాలని జడ్పీ సీఈవో పద్మజ రాణి ఎంపీడీవోను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయాన్ని కరీంనగర్ జడ్పీ సీఈవో పద్మజ రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం లోని వివిధ రికార్డులను పరిశీలించారు. 2007-08 నుండి ఇప్పటి వరకు మిగిలిన నిధులు వెంటనే తిరిగి చెల్లించాలని అన్నారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లు చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తంరావు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను బలోపేతం చేస్తా..


కటారిని సన్మానిస్తున్న నాయకులు

గొల్లపల్లి : జిలా గ్రంథాలయాలకు స్వంత భవనాలు నిర్మించటం, వాటిని బలోపేతం చేయటానికి శాయశక్తుల కృషి చేస్తానని గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు అన్నారు. శుక్రవారం గుంజపడుగు గ్రామాన్ని సందర్శించారు. ఎంపీపీ సత్తవ్వహన్మాండ్లుతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు నారాయణ రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీంధర్ రెడ్డి, సర్పంచ్ రాజు, ఎంపీటీసీ నవ్వ తిరుపతి, నాయకులు కిషన్, శంకర్, అంజయ్య, అంజయ్య, కిష్టారెడ్డి, సత్యానారాయణ పాల్గొన్నారు.

ప్రమాద సూచిక బోర్డుల ఏర్పాటు



ప్రమాద సూచిక బోర్డ్‌ను ఏర్పాటు చేస్తున్న పోలీసులు

కొడిమ్యాల: మండలంలోని పూడూర్ రోడ్‌పై శుక్రవారం కొడిమ్యాల ఎస్సై కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కొడిమ్యాల పోలీసులు మూల మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసారు. కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై పూడూర్ గ్రామ శివారులోని సాయిబాబా ఆలయం, ఆరెపల్లి బస్‌స్టేజీ, పూడూర్ వద్ద ప్రమాదాలు, మూలమలుపులు ఉన్నట్లు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ భర్త చింతపంటి అయిలయ్య, హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య ఉన్నారు.

నేడు బార్ అసోసియేషన్, కోరుట్ల పోలీసుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

మెట్‌పల్లి టౌన్: పట్టణంలో ఈ నెల 5వ తేదీన మెట్‌పల్లి బార్ అసోసియేషన్, కోరుట్ల పోలీసుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వేంపల్లిలో హరితహారం

మల్లాపూర్: మండలంలోని వేంపల్లి గ్రామంలో హరితహారం కార్యక్రమలో భాగంగా శుక్రవారం పలువురు మొక్కలు నాటారు. అనంతరం ఎస్ఐ సతీశ్ హరిత రక్షణ కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటుతూ రక్షించుకోవాల్సిన అవసర ముందని వివరించారు. హరితరక్షన కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఇదిలా ఉండగా చిట్టాపూర్‌లో నోడల్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హరితరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సరోజ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కల సంరక్షణకై పలు కార్యక్రమాలను చేపట్టేందుకు చర్చించారు.

అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరపాలి

మెట్‌పల్లి: ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ సహకార సంఘంలో చోటుచేసుకున్న అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని కోరుతూ చెరుకు ఉత్పత్తిదారుల సంఘం మాజీ అధ్యక్షుడు సురకంటి లింగారెడ్డి శుక్రవారం మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ డీఏఓ హన్మంతరెడ్డికి వినతిపత్రం అందించారు. సహకార సంఘంలో సుమారు రూ. 20 లక్షల విలువ గల ఎరువులు, యూరియా విక్రయాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. సంబంధిత అక్రమాల వ్యవహారంపై విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పడిగెల నవీన్, రాజేందర్, గోపి, నిరంజన్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి కోవింద్‌ను కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు

మెట్‌పల్లి: భారతదేశపు ప్రథమ పౌరుడు, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను శుక్రవారం నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావుతో పాటు టీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల బృందం సభ్యులు కలిశారు. దేశ రాజధాని ఢిల్లీలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతనంగా భారతదేశపు రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కేంద్ర రోడ్లు, హైవేస్, షిప్పింగ్ శాఖా మంత్రి నితిన్ గడ్కారిని కలిశారు. జగిత్యాల చుట్టూ మూడు బైపాస్ రోడ్లను వేయించాలని కోరుతూ విన్నవించారు. ఇందుకు కేంద్ర మంత్రి గడ్కారి సానుకూలంగా స్పందించినట్లు టీఆర్ఎస్ వర్గాలు తెలిపారు. వారి వెంట ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, గణేశ్ గుప్తా, షకీల్‌ఖాన్, జీవన్‌రెడ్డి, జగిత్యాల టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ డాక్టర్ సంజయ్‌కుమార్ తదితరులున్నారు.

పరకాల బల్దియాలో మెట్‌పల్లి కమిషనర్ పర్యటన

మెట్‌పల్లి: వరంగల్ రూరల్ జిల్లా పరకాల నగర పంచాయతీలో శుక్రవారం మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ నర్సయ్య పర్యటించారు. వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసిన మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ నర్సయ్యకు ఆ శాఖ ఉన్నతాధికారులకు పరకాలలో వందశాతం నిర్మాణాలు జరపడానికి ప్రత్యేక బాధ్యతలను అప్పగించారు. ఇందులో భాగంగా పరకాల మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, మెప్మా అధికారులను కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పరకాలలోని పలు వార్డుల్లో పర్యటించి లబ్ధిదారులను కలిసి త్వరగా నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించినట్లు కమిషనర్ నర్సయ్య సూచించారు.

గ్రామంలో 40 వేల మొక్కలు నాటడమే లక్ష్యం

మెట్‌పల్లి: గ్రామంలో 40 వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మెట్‌పల్లి ఎంపీడీఓ వెంకటేశ్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేంపేట గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న గుంతల తవ్వకం పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. కాగా గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాకతీయ కాలువ పక్కన పలువురు రైతులు భూములను కబ్జా చేసుకొని సాగు చేస్తుండగా సంబంధిత భూములను పరిశీలించారు. అనంతరం ఆయా రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సదరు భూముల్లో విధిగా మొక్కలు నాటాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శరత్‌కుమార్ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారంపల్లి శ్రీనివాస్, మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నల్ల తిరుపతిరెడ్డితో పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

మెట్‌పల్లి: పట్టణంలోని వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డులకు చెందిన ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. శాస్త్రోక్తంగా పురోహితులు సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహింపచేశారు. ఈ సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష, కార్యదర్శులు దొంతుల రాజ్‌కుమార్, పెంటయ్య, నాయకులు మైలారపు రాము, అజయ్, కోట కిరణ్‌కుమార్, గంప శ్రీనివాస్, గంగాదర్ అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

● మల్లాపూర్ మండలంలో...

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మి వ్రతాలను పలువురు మహిళలు ఘనంగా నిర్వహించారు. మల్లాపూర్ వాసవి మాత ఆలయం, లక్ష్మి వెంకటేశ్వర ఆలయం, దుర్గామాత ఆలయం, మొగిలిపేటలో గల లక్ష్మి వెంకటేశ్వర స్వామి, రాఘవపేట, చిట్టాపూర్, వాల్గొండ, ముత్యంపేట తదితర గ్రామాల ఆలయాల్లో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతము ను నోచుకున్నారు. పరస్పర పసుపు కుంకుమలను ఇచ్చిపుచ్చుకున్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆర్యవైశ్యులు

● ఇబ్రహీంపట్నం మండలంలో...

ఇబ్రహీంపట్నం: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా సామూహిక కుంకుమపూజలు

మెట్‌పల్లి: పట్టణంలోని ఆరో వార్డు పద్మశాలీ వాడకట్టు సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయంలో శుక్రవారం సామూహిక కుంకుమపూజలను కన్నుల పండువగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఆలయంలో పలు ప్రత్యేక



సామూహిక వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

పూజలు, అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. ఆయా కాలనీలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు అన్నం నాగరాజు, ఉపాధ్యక్షుడు రాంపెల్లి రాజారాం, కోశాధికారి బేతు భాస్కర్, నాయకులు సాంబారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● అయ్యప్ప ఆలయంలో గణపతి హవనం

మెట్‌పల్లి: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పలు ప్రత్యేక పూజలు జరిగాయి. సాయంత్రం సామూహిక కుంకుమార్చన జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కోట బుచ్చిగంగాదర్, నాయకులు పాల్గొన్నారు.

రైతులకు రూ. 299 కోట్ల క్రాప్‌లోన్లు

- కేడీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి
- ఇబ్రహీంపట్నంలో ఏటీఎం కేంద్రం ప్రారంభం

ఇబ్రహీంపట్నం: జిల్లా వ్యాప్తంగా కేడీసీసీ ఆధ్వర్యంలో రూ. 299 కోట్ల క్రాప్‌లోన్లను అందించామని కేడీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేడీసీ సీ బ్యాంకు ఆవరణలో నూతన ఏటీ ఎం కేంద్రాన్ని ఆయన ప్రారంభిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి మాట్లాడారు. ఇప్ప టి వరకు జిల్లా వ్యాప్తంగా 1.23 లక్షల మందికి రూ. 299 క్రాప్ లోన్లను అందించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 50 ఏటీఎం కేంద్రాల ను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఇప్పటి వరకు 10 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేడీసీసీ ఆధ్వర్యంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగదారులు, లబిదారులు సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో



ఇబ్రహీంపట్నంలో ఏటీఎం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి

ఇబ్రహీం పట్నం సింగిల్ విండో చైర్మన్ అల్లూరి రఘుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ నేమూరి లత, కేడీసీసీ డైరెక్టర్ ఆరె రాజ్‌కుమార్, నాయకులు సత్యనారాయణ, అశోక్ రెడ్డి, రమేశ్, సీఈఓ సతీశ్, రాములు, రాజేశ్వర్ గౌడ్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అసమర్థత వల్లే సూరమ్మ చెరువు పనుల్లో జాప్యం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్



రోడ్డుపై ధర్నా చేస్తున్న నాయకులు, రైతులు

కథలాపూర్: వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు అసమర్థత వల్లే సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనుల్లో జాప్యం జరుగుతోందని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు ఆది శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని తాండ్ర్యాలలో మేడిపల్లి, కథలాపూర్ మండలాలకు చెందిన రైతులతో ప్రత్యేకంగా సమావేశమై ఆందోళన కోసం కార్యచరణ రూపొందించుకున్నారు. దాదాపు 50 వేల ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేసే రిజర్వాయర్‌కు దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలోనే నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. రైతులకు నష్టపరిహారం ఎకరానికి రూ. 4.20 లక్షలు ఇస్తామని ఎమ్మెల్యే, మంత్రి ప్రకటిస్తే తాను రూ. 4.95 లక్షలు రైతుల తరపున పోరాటం చేసి ఇప్పించామని పేర్కొన్నారు. ఏడాది నుంచి పనులు ప్రారంభిస్తామని చెబుతూ నష్టపరిహారం చెల్లింపులో విపరీత కాలయాపన చేయడం ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. కాగా సూరమ్మ చెరువు రిజర్వాయర్‌లో ముంపునకు గురయ్యే భూములకు నష్టపరిహారం కేటాయించడంతో పాటు వెంటనే పనులను ప్రారభించాలని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నెల 6న కథలాపూర్‌లో రిలే నిరాహార దీక్ష, 9న మేడిపల్లి నుంచి జగిత్యాల కలెక్టరేట్‌కు రైతులతో భారీ ఎత్తున పాదయాత్ర చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్న నాగమల్లేశ్, మండల బీజేపీ అధ్యక్షుడు వన్నెల రాజాగౌడ్, ప్రధాన కార్యదర్శి కాయితి నాగరాజు, కడారి శ్రీనివాస్, మేడిపల్లి నాయకులు దశరథరెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షుడు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

మల్లాపూర్: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ నిర్మాణం చేసుకోవడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని టీఆర్ఎస్ విద్యార్థి విభాగం మల్లాపూర్ మండల అధ్యక్షుడు నాగేంద్రబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులచే సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడకుంట్ల నవీన్, స్వామి, తేజ, వంశీ, కార్తిక్, హేమంత్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

వివాదస్పద స్థలం పరిశీలన

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో గల ఓ వివాదస్పద స్థలాన్ని శుక్రవారం ఫారెస్టు రేంజ్ అధికారి రాజేశ్వర్‌రావు పరిశీలించారు. సంబంధిత విశ్వబ్రాహ్మణ సంఘ నేతలతో మాట్లాడి సమస్య అడిగి తెలుసుకున్నారు. వివాదస్పద స్థల వ్యవహారంపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేస్తామన్నారు. ఈకార్య క్రమంలో పలువురు ఫారెస్టు అధికారులు, ఉద్యోగులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతీ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

మల్లాపూర్: మండలంలోని వేంపల్లి వెంకట్రావుపేట ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్టాపనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు గంగాదర్ అందించిన విరాళంతో సరస్వతీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పలువురు వేద బ్రాహ్మణులు జరిపిన విగ్రహ ప్రతిష్టాపనోత్సవంలో పలువురు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, నాయకులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

విలేకరుల ఫోన్ నంబర్లు
జగిత్యాల స్టాఫర్,9985411284, జగిత్యాల టౌన్, 9618670108
జగిత్యాల అగ్రికల్చర్,9440231172 బీర్‌పూర్, 9394881518
జగిత్యాల రూరల్,9949111531 సారంగాపూర్, 9949323638
రాయికల్, 9440023248 మేడిపల్లి, 9849011819

హరితహారం పనుల పరిశీలన

సారంగాపూర్: బట్టపెల్లి గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటేందుకు తీస్తున్న గుంతలను సెక్షన్ అధికారి కనుకయ్య పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సరియైన కొలతలతో గుంతలు తీసినప్పుడే మొక్కలు బతికే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రధానం

సారంగాపూర్ : మండలంలోని పెంబట్ల ఉన్నత పాఠశాలలో జగిత్యాల అరుణ హాస్పిటల్ ఆధ్వర్యంలో 104 శాటిలైట్‌ల ప్రయోగం ఇస్రో విజయం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరచిన 50మంది విద్యార్థులకు వివిధ రంగాల్లో కృషి చేసిన శాస్త్రవేత్తల జీవితచరిత్ర పుస్తకాలను పిల్లల వైద్య నిపుణులు, సామాజిక వేత్త డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గుర్నాథం లక్ష్మిమల్లారెడ్డి ప్రధానం చేశారు. అలాగే పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కోండ్ర జానకి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

సారంగాపూర్ : సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల టీఆర్‌ఎస్ కార్యకర్తల మండల స్థాయి సమావేశం నేడు సారంగాపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న అధ్యక్షులు గుర్రాల రాజేందర్ రెడ్డి, నారపాక రమేష్ తెలిపారు. సమావేశానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సంజయ్ కుమార్ హాజరవుతున్నారని కావున కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సింగిల్ విండో ఛైర్మన్‌లు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

టీఆర్‌ఎస్‌వీ సభ్యత్వ నమోదు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో శుక్రవారం టీఆర్‌ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ ఠాకూర్ ప్రభాత్ సింగ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందకుపైగా విద్యార్థులకు సభ్యత్వాలను అందజేశారు. కార్యక్రమంలో అజిత్‌రావు, మనోహర్, రంజిత్, వెంకటేష్, అర్షద్, సాయి, ఆదిత్య, హరీష్, శ్రీకాంత్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంఘమిత్ర యూత్ అధ్యక్షుడిగా మధు

రాయికల్: రాయికల్ సంఘమిత్ర యూత్ అధ్యక్షునిగా సూరమధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జిల్లాల సుధాకర్, కోశాధికారిగా బోడ్గంరాజు, ప్రధాన కార్యదర్శిగా కొంగరి తిరుపతి కార్యవర్గ సభ్యులుగా జిల్లాల సతీష్, మల్లారెడ్డి, చిన్నమల్లారెడ్డి, పడిగెల కిషోర్, పటేల్ నరేంధర్‌లను ఎన్నుకున్నారు.

బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా గంగయ్య

జగిత్యాల టౌన్ : జగిత్యాల జిల్లా దళిత మోర్చ ఉపాధ్యక్షునిగా గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గుండ గంగయ్యను నియమిస్తూ దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు మకిల్ ఇస్రాయిల్ శుక్రవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. 1994 నుంచి గంగయ్య బీజేపీలో పని చేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పాటును అందించాడు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు భాజోజీ భాస్కర్, ఉట్కూరి అశోక్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

భవనాలు శిథిలం.. వసతులు అధ్వానం

●అవస్థలు పడుతున్న విద్యార్థులు

రాయికల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నా మౌలిక వసతులు మాత్రం సమకూరడం లేదు. మండలంలో మొత్తం 58 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 36 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత, తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో 18 ఉన్నత పాఠశాలలు, రెండు గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఉన్నాయి. 2016-17 విద్యాసంవత్సరంలో సుమారు 5,600మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించారు. చాలా గ్రామాల్లో గ్రామస్థుల సహకారంతో ప్రాథమిక విద్య ఇంగ్లీష్‌మీడియంలో నడుస్తుండగా ఈఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగింది.

మండల వ్యాప్తంగా 42తరగతి గదులను మరమ్మత్తు చేయించాల్సిఉంది. 40పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులకు గదులు సైతం లేవు. అల్లీపూర్, ఇటిక్యాల, మూటపెల్లి, కొత్తపేట, రామాజీపేట, ఆలూరు, తాట్లవాయి గ్రామాల్లో విద్యార్థులకు తరగతి గదుల కొరతతో పాటు మూత్రశాలలు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేవు. చాలా పాఠశాలల్లో బోరు నీటినే విద్యార్థులు తాగుతున్నారు.


భూపతిపూర్‌లో శిథిలావస్థకు చేరిన ప్రాథమిక పాఠశాల

ఆలూరు, మూటపెల్లి, రామాజీపేట, అయోధ్య పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేకపోవడంతో విద్యారులు క్రీడలకు దూరమవుతున్నారు. అల్లీపూర్, కొత్తపేట, రామాజీపేట, ఆలూరు గ్రామాల్లో ఆర్వీఎం కింద అదనపు తరగతి గదులకు నిధులు మంజూరు కాగా ఆలూరులో మాత్రమే భవన నిర్మాణం పూర్తయింది. మిగతా గ్రామాల్లో పనులు పూర్తి కాలేదు. ఈవిద్యా సంవత్సరమైనా ఈగదుల నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు కొంతవరకు తరగతి గదుల కొరత తీరనుంది. ప్రభుత్వం స్పందించి వసతుల కల్పనకు కృషిచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

తరగతి గదులకు నిధులు మంజూరు చేయాలి

గుర్రం భావనా మహేందర్‌గౌడ్, సర్పంచ్, భూపతిపూర్



ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్‌మీడియంలో భోదించడంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. పాఠశాలలోని తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో గదులు లేక ఇబ్బందిగా మారింది. ప్రాథమిక పాఠశాలలకు తరగతి గదులు మంజూరు చేయాలి. విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాలల్లో వసతులు కల్పించాలి.

ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం

శ్యాంసుందరాచారి, మండల విద్యాధికారి



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు, మూత్రశాలల కొరత తదితర సమస్యలపై నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు పంపించాము. నిధులు మంజూరు చేయాలని కోరాం. పాఠశాలల్లో వసతుల కల్పనకు నిధులు మంజూరు కాగానే చర్యలు తీసుకుంటాము.

వరాలిచ్చేతల్లి వరలక్ష్మికి భక్తుల ప్రత్యేక పూజలు

సారంగాపూర్: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీదుబ్బరాజన్న క్షేత్రంలో శ్రావణశుక్రవారం వరలక్ష్మి శుక్రవారం పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోగల పార్వతీ రాజరాజేశ్వర స్వామిలకు పంచామృత, అభిషేకాలు, పుష్పార్చన, కుంకుమార్చన, వరలక్ష్మివ్రతాలు, స్వామివార్లకు ప్రత్యేక అలంకరణ వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్నాథం లక్ష్మిమల్లారెడ్డి, ట్రస్ట్ చైర్మన్ పొరండ్ల శంకరయ్య, సర్పంచ్ తోడేటి శేఖర్ గౌడ్, ఎంపీటీసీ కొలపాక లక్ష్మిరాజం, ఈవో కాంతారెడ్డి, అర్చకులు చంద్రశేఖర్, సాగర్, మధుకర్, కైలాసం పాల్గొన్నారు.


రాయికల్‌లో వ్రతాలు


సారంగాపూర్‌లో భక్తుల పూజలు

ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

రాయికల్: శ్రావణమాసం శుక్రవారంను పురస్కరించుకుని ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవీ కన్యకాపరమేశ్వరి, సంతోషిమాత ఆలయాల్లో మహిళలచే పూజారులు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేయించారు. ఈ సందర్భంగా మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు విజయ్‌బాబు శర్మ, సత్యనారాయణ శర్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

బీర్‌పూర్: మొక్కల సంరక్షణ కళాశాలలోని అందరిపై బాధ్యత ఉంటుందని జగిత్యాల ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హరితహారంలో భాగంగా మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు కళాశాల ప్రహరీ కావాలని, బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కోండ్ర రాంచంద్రారెడ్డి, ఎంపీడీవో పుల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు, సర్పంచ్ కోమన్‌పల్లి అనితగంగాధర్, ఎంపీటీసీ మసర్తి జమునరమేష్, నాయకులు గుడిసె జితేందర్‌యాదవ్, అక్కినపల్లి సంపత్; బదినపల్లి శంకర్ పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హరితహారంను సామాజిక బాధ్యతగా భావించాలి


మొక్కలు నాటుతున్న చైర్ పర్సన్

బల్దియా చైర్ పర్సన్ విజయలక్ష్మి

జగిత్యాల టౌన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జగిత్యాల బల్దియా చైర్ పర్సన్ విజయలక్ష్మిదేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళాశాల, సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో రోటరీక్లబ్ జగిత్యాల సెంట్రల్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్ గాజుల రాజేందర్, ప్రిన్సిపాల్ సిరిసిల్ల రాజేందర్ శర్మ, ఉపాధ్యాయులు రంగారెడ్డి, రాజేందర్, వేణుగోపాల్, కిరణ్ కుమార్, సురేందర్ కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పరామర్శ

రాయికల్: మండలంలోని కుమ్మరిపెల్లి గ్రామానికి చెందిన ఇంద్రాల దమ్మయ్య ఇటీవల తన కుమారుడి పెళ్లిలో గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుబూతి తెలియజేశారు. వీరివెంట సర్పంచ్ నందయ్య, పార్టీ నాయకులు రవీంధర్‌రావు, సుధాకర్‌రావు, నర్సయ్య, దివాకర్, హరికృష్ణ, సంజీవ్ ఉన్నారు.

జీవో ప్రకారమే నష్టపరిహారం

సారంగాపూర్: మండలంలోని గణేష్‌పల్లిలో ముంపుకు గురయ్యే భూములపై ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారమే నష్టపరిహారం చెల్లించేలా కృషి చేస్తామని ఆర్డీవో నరేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గణేష్‌పల్లి గ్రామంలోని రోళ్ళవాగు ఆధునికీకరణ పనుల్లో భాగంగా ముంపుకు గురయ్యే భూములను ఆర్డీవో పరిశీలించారు. రైతులను అడిగి పలు వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వసంత, ఆర్‌ఐ వంశీకృష్ణ, వీఆర్‌వో సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

ముర్రుపాలపై అవగాహన

జగిత్యాల రూరల్ : జగిత్యాల మండలం మోతె గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ గర్భిణీలకు, బాలింతలకు ముర్రుపాల విశిష్టత గురించి అవగాహన కల్పించారు. జన్మించిన పిల్లలకు మొదటి ఆరు నెలలలోపు ముర్రుపాలు తాగిస్తే తల్లిబిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ, అంగన్‌వాడీలు శారద, సుకన్య, ఏఎన్‌ఎం, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


పౌష్టికాహారం అందజేస్తున్న రాజశ్రీ

‘హరితవనం’ ఏర్పాటుకు సహకరించాలి

కోరుట్ల: ప్రతీ ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి కోరుట్ల పట్టణాన్ని ‘హరితవనం’ ఏర్పాటు చేయడానికి సహకరించాలని కోరుట్ల మున్సిపల్ డీఈ ప్రభాకర్‌రెడ్డి, మండల విద్యాధికారి నరేశంలు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ శరత్‌కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో కోరుట్ల పట్టణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు కళాశాల యాజమాన్యాలతో ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ ప్రభాకర్‌రెడ్డి, ఎంఈఓ నరేశంలు మాట్లాడుతూ పాఠశా లలు, కళాశాలల ఆవరణల్లో విధిగా మొక్కలు నాటి సం రక్షించాలన్నారు. హరితహారం మూడో విడుత కార్యక్రమంలో భా గంగా లక్ష్యం మేరకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షిం చాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించడానికై వాటిని దత్తత తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం, పెంచడంలో నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఈ మహిపాల్, సానిటరి ఇన్స్‌పెక్టర్ రాజయ్య, శ్రీహరి, ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నిర్ణయం హర్షణీయం...

- రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

కోరుట్ల: దంపతుల అంతర్ రాష్ట్ర బదిలీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. దీంతో 24 శాఖల నుంచి 176 మంది ఉద్యోగులకు లాభం చేకూరనుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎండీ వకీల్ పలువురు పాల్గొన్నారు.

● నేడు, రేపు శిక్షణ తరగతులు...

రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాలోని రెవెన్యూ శాఖకు చెందిన నాల్గో తరగతి ఉద్యోగుల నుంచి తహసీల్దార్‌ల వరకు ఉన్న రెవెన్యూ ఉద్యోగులందరికీ తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సేవా సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 5, 6వ తేదీల్లో నిపుణులతో శిక్షణ తరగతుల ఏర్పాటు చేసినట్లు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ఎండీ వకీల్‌లు శుక్రవారం తెలిపారు. రెవెన్యూ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సంబంధిత కార్యక్రమాల్లో శ్రమిస్తున్న రెవెన్యూ ఉద్యో గులు, తహసీల్దార్లు పనుల భారంతో శారీరక, మానసిక ఒత్తిడులకు గురవుతున్నందున తమ కేంద్రం సంఘ అధ్యక్షుడు ఎం శివ శంకర్ ఆధ్వర్యంలో మానసిక వ్యక్తిత్వ వికాసం, యోగా, ధ్యాన్యంపై హైదరాబాద్‌లో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి...

కోరుట్ల: చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని బీసీ యువజన సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీలు బీసీలను ఓటర్లుగానే భావిస్తున్నారే తప్పా అధికారం దక్కనివ్వడం లేదని ఆరోపించారు. వచ్చే 2019 ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు జనాభాదామాష ప్రకారం బీసీలకు 50 శాతం టికెట్లు కేటాయించాలని కోరారు. రాజ్యాంగ సవరణ చేసి బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కాగా ఈ నెల ఆరో తేదీ నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించే ఛలో డిల్లీ కార్యక్రమంలో బీసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆలయ భూములు పరిశీలన

కోరుట్ల: పట్టణంలోని అతిపురాతన దేవాలయమైన వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో గల పలు భూములను శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు పరిశీలించారు. దేవాలయం యొక్క ధర్మకర్తల మండలి చైర్మన్ ఎలుగూరి కిరణ్, ధర్మకర్తలు జుంబర్తి రమేశ్, సిరికొండ గోపాల్; సంద శ్రీపతి, ఆడెపు వెంకటేశ్వర్లు, సుకన్య అశోక్ తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేగుల భూమానందం, కట్కూరి లింగం, ఈఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య పాల్గొన్నారు.

గుండెపోటుతో గీత కార్మికుడి మృతి

కోరుట్లరూరల్: మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన దొమ్మటి నారాయణ(52) అను గీత కార్మికుడు శుక్రవారం గుండెపోటుతో మృతిచెందాడు. నారాయణ ఎప్పటి మాదిరిగానే తన ఇంటి నుంచి కల్లు గీయడానికై ఈదుల్లోకి వెళ్లాడు. ఈ క్రమంలో మార్గం మధ్యలో నారాయణ గుండెపోటుకు గురై మృతిచెందాడు. నారాయణకు భార్య సత్తమ్మ, నలుగురు కుమార్తెలు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రా మస్థులు, గీత కార్మికులు కోరుతున్నారు.

వైభవోపేతంగా వరలక్ష్మీ వ్రతం

● కన్నుల పండువగా లక్ష్మీదేవికి అభిషేకం

కోరుట్ల: శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని పట్టణంలోని వాసవి మాత ఆలయంలో శుక్ర వారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి పలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. లక్ష్మీదేవికి విశేష అభిషేకాలను నిర్వహించారు. సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్రనామ పారాయణంలో పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నీలి మధుసూదన్, ఆలయ అర్చకులు పాలెపు రామకృష్ణ శర్మ, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, వైశ్య సంఘం నాయకులు మైలారపు లింబాద్రి, శ్రీనివాస్, కొత్త చంద్రశేఖర్, సోమశేఖర్, భువన, మాధురి, పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

● శివమార్కండేయ ఆలయంలో...

పట్టణంలోని శివమార్కండేయ దేవాలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని రెండో శుక్ర వారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల యంలో పలు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి విశేష అభిషేకాలను నిర్వహించారు. నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రదీప్ శర్మ, శ్రీధర్ శర్మ, పద్మశాలీ సంఘ నాయకులు చిలుక గంగారాం, రుద్ర సుధాకర్, జిం దం లక్ష్మీనారాయణ, రుద్ర ఆనంద్, జక్కుల ప్రవీణ్ కుమార్, భీమనాతి రమేశ్, అల్లె గణేశ్, లక్ష్మీనారాయణతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సామూహిక వ్రతంలో పాల్గొన్న మహిళలు



లక్ష్మీదేవికి అభిషేకం చేస్తున్న అర్చకులు

వర్షాలు కురవాలని ‘లయన్స్‌క్లబ్’ ప్రత్యేక పూజలు

కోరుట్ల: వర్షాలు కురవాలని... ప్రజలు సిరి సంపదలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ కోరుట్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అష్టలక్ష్మీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఆలయంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా లోకం సుభిక్షంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఉషాకిరణ్, కార్యదర్శి జక్కని ధనుంజయ్, కోశాధికారి, ఆలయ కర్త ఎలిశెట్టి భూంరెడ్డి, క్లబ్ సభ్యులు అన్నం అనిల్, ఆడెపు మధు, గుంటుక సురేశ్, చాప కిశోర్, బండి మురళీ, కొక్కుల మురళీ, దుబాయ్ శీను తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి

కోరుట్ల: ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి సూచించారు. శుక్రవారం ఆమె ఆదేశాల మేరకు పట్టణంలోని మద్దులచెరువులో పేరుకు పోయిన మురుగు నీటిని జేసీబీ సహాయంతో మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఇటీవల పలు సందర్భాల్లో మద్దుల చెరువు సమీపంలో ఉన్న పలువురు కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకు విషయమై ఫిర్యాదు చేశారు. స్పందించిన కమిషనర్ వాణిరెడ్డి ఆదేశాల మేరకు మురుగునీటి తొలగింపు పనులను చేపట్టారు. దోమలు అభివృద్ధి చెందకుండా బ్లీచింగ్ పౌడర్‌ను పిచికారి చేయించారు. అనంతరం కమిషనర్ వాణిరెడ్డి మాట్లాడుతూ కాలనీ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున పట్టణ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ రాజయ్య, సిబ్బంది రమేశ్ తదితరులు పాల్గొన్నారు



జేసీబీతో మురికి నీటిని మళ్లిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఆర్థిక వ్యవస్థ పటిష్టంలో సహకార సంఘాలే కీలకం

● వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

కథలాపూర్: సన్న, చిన్నకారుల రైతులకు పరిపుష్టిని అందించడంతో పాటు ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతంలో సహకార సంఘాలే కీలక భూమిక పోషిస్తున్నాయని ఎమ్మెల్యే రమేశ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని భూషణరావుపేట సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోలు పంపు, గోదాములు ప్రారంభించన అనంతరం సిరికొండలోని గంగపుత్ర సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆర్థిక సంక్షోభాల సమయంలో సొసైటీలు ఎలాంటి సంక్షోభాలకు గురికాకపోవడానికి కారణం రైతుల సమష్టి పట్టుదలేనన్నారు. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా సహకార సంఘాలకు స్థానం లభించడం శుభపరిణామన్నారు. అనంతరం కేడీసీసీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ సహకార సంఘాలను బలోపేతం చేసే క్రమంలో ఒకే ప్రాంగణంలో రైతులకు అన్ని వసతులు అందేలా చూస్తున్నామన్నారు. మొబైల్ బ్యాంకింగ్‌కు ఆర్‌బీఐ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి మాట్లాడుతూ రూ. 93 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కోరుట్ల, జగిత్యాల, ఖమ్మం, నిజామాబాద్‌లో కోల్డ్ స్టోరేజీలు నిర్మిస్తున్నామని తెలిపారు. అనంతరం సిరికొండ, భూషణరావుపేటలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు, వైస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, సర్పంచ్ గడ్డం లక్ష్మీ - భూమారెడ్డి, ఎంపీటీసీ భూవనేశ్వరి, వివిధ సైటీల చైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

మల్లన్న గుట్టపై 2000 మొక్కలు

కోరుట్లరూరల్: మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మల్లన్న గుట్టపై హరితహారం మూడో విడుత కార్యక్రమంలో భాగంగా సుమారు రెండు వేల మొక్కలను నాటడానికి అధికారులు కసరత్తులు చేస్తున్నారు. ఈ మేరకు జరుగుతున్న పనులను శుక్రవారం ఎంపీడీఓ సంతోష్ కుమార్ పరిశీలించారు. మల్లన్న గుడి ఆవరణలో నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. పచ్చదనాన్ని మరింత పెంపొందించడంలో భాగంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఖాతా అనుసంధానం సర్వే పరిశీలన

మండలంలోని పైడిమడుగు, జోగిన్‌పల్లి గ్రామాల్లో ఆధార్, బ్యాంకు అకౌంట్ల అనుసంధానం కోసం చేస్తున్న సర్వేను శుక్రవారం ఎంపీడీఓ సంతోష్‌కుమార్ పరిశీలించారు. గ్రామంలో ఉపాధి హామి పథకం కూలీలకు సంబంధించిన వేతనాలను సకాలంలో అందించడానికై అనుసంధానం ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. జాబ్ కార్డు కలిగిన ప్రతీ కూలీ ఇంటికి వెళ్లి ఇంటింటి సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కోరుట్ల: పట్టణంలోని ఐబీ రోడ్డు నుంచి జాతీయ రహదారి వరకు జరిగిన ఆక్రమణలపె కలెక్టర్ శరత్‌కు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు కోరుట్ల ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి నాయకులు పేట భాస్కర్, విశ్వనాథం, సుదర్శన్, తునికి భాస్కర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ పట్టణంలో టౌన్‌ప్లానింగ్‌లో చూపించిన విధంగా కాకుండా ఐబీ రోడ్డు నుంచి జాతీయ రహదారి వరకు గల 40 ఫీట్ల రహదారి ఆక్రమణలకు గురై దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. రహదారి ఆక్రమణలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని కోరారు.

వర్షాల కోసం వరదపాశం

మల్యాల : మండలంలోని రామన్నపేటలో వర్షాల కోసం స్థానిక హనుమాన్ ఆలయంలో గ్రామస్థులు వరదపాశం నిర్వహించారు. శ్రీస్వామి వారికి జలాభిషేకం చేశారు. వీటికన్న ఒకరోజు ముందు నుంచి ఏకవనం పేరిట నిర్వీరామంగా 24గంటల పాటు సమస్త దేవతలను భజనలతో కొలవడం ఆనవాయితీ. కాగా గురువారం ప్రారంభించిన ఈ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఏకవనం ముగియగానే వరదపాశం కార్యక్రమంను నిర్వహించారు.

రోళ్ళవాగు ఆధునీకరణ కోసం ఉమ్మడి సర్వే



రోళ్ళవాగును పరిశీలిస్తున్న అధికారులు

బీర్‌పూర్ : రోళ్ళవాగు ఆధునీకరణ పనులు చేపట్టేందుకు శుక్రవారం ఎస్సారెస్పీ, రెవెన్యూ అధికారులు ఉమ్మడి సర్వే నిర్వహించారు. ఆర్డీవో నరేందర్, ఎస్సారెస్పీ డీఈ చెక్రు నాయక్‌లు రెండు శాఖల సిబ్బందితో కలిసి ముంపుకు గురయ్యే వ్యవసాయ భూములను పరిశీలించారు. ముంపునకు ఏ భూమి ఎంత వరకు ముంపుకు గురవుతుందన్న అంచనాలు వేసేందుకు సర్వేలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేందర్, ఏఈ కృష్ణ, వీఆర్‌వోలు నచ్చయ్య, రిజ్వానా పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల మెరుపు సమ్మె

జగిత్యాల టౌన్ : జిల్లా కేంద్రంలోని ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట శుక్రవారం తమ సమస్యల సాధనకై తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ వర్కర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మెరుపు సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకన్న, జానకిరాములు, సిద్దు, శ్రీనివాస్, మల్లేశం, సతీష్, వెంకన్న, సీనయ్య, పురుషోత్తం, హరీష్, ప్రసాద్ పాల్గొన్నారు.

వైశ్యభవన్ రోడ్డుకు మాస్టర్‌ప్లాన్‌లో మినహాయింపు

జగిత్యాల టౌన్ : మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా వైశ్యభవన్ రోడ్డును 30ఫీట్ల వెడల్పు చేయాలని నిబంధనలు ఉన్నాయి. అయితే వైశ్యభవన్ ఈ రోడ్డులో ఉండటంతో పలువురు ఈ రోడ్డును మాస్టర్‌ప్లాన్ నుంచి మినహాయించాలని బల్దియా అధికారులకు మొరపెట్టుకున్నారు. గతంలో అధికారుల సైతం ఈ రోడ్డును మాస్టర్‌ప్లాన్‌లో వెడల్పు చేసేందుకు నిర్ణయించారు. కొంత మంది సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం వైశ్య భవన్ రోడ్డును మినహాయిస్తూ జీవో ఎంఎస్ నెంబర్ 207 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. వైశ్యభవన్ రోడ్డును రెసిడెన్షియల్ నుంచి కమర్షియల్ ఏరియాగామారుస్తుఉత్తర్వులుజారీ చేశారు.

హెల్మెట్ లేని డ్రైవింగ్ ప్రమాదకరం

- చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్: హెల్మెట్ లేని డ్రైవింగ్ ప్రమాదకరమని ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో జాగృతి ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి సిరంగి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సిస్టర్స్ ఫర్ చేంజ్ గిఫ్ట్ ఎ హెల్మెట్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజమాబాద్ ఎంపీ కవిత రాఖీ పండగ సందర్భంగా మహిళలు తమ సోదరులకు హెల్మె ట్ బహుకరించాలని పిలుపునిచ్చారని అన్నారు. కార్యక్రమంలో జాగృతి మండల కన్వీనర్ జగదీష్, యూత్ కన్వీనర్ సురేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

40 శాతం తగ్గింపుపై చేనేత వస్త్రాల విక్రయం

జగిత్యాల అర్బన్ : ఈనెల 7వ తేదిన నిర్వహించే మూడో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా 40 శాతం తగ్గింపుపై చేనేత వస్త్రాల విక్రయాలను నిర్వహించనున్నట్లు టెస్కో జగిత్యాల మేనేజర్ అనుమల్ల వెంకటేష్ తెలిపారు. 5 నుంచి 15 వరకు 40 శాతం తగ్గింపుపై జగిత్యాల విక్రయశాలలో విక్రయాలను చేపడుతుండగా, జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్‌లో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసి 7 నుంచి విక్రయాలను చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చైనా వస్తువులను బహిష్కరించాలి

గొల్లపల్లి : స్వదేశీ వస్తువులు ముద్దు.. చైనా వస్తువులు వద్దు అంటూ విదేశీ వస్తువుల వాడకాన్ని బహిష్కరించాలని కోరుతూ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఈర్తి మధుకర్ ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలను శుక్రవారం మండల కేంద్రంలో పంపిణీ చేశారు. జాతీయ స్వదేశీ సురక్ష ఉద్యమంలో భాగంగా విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేస్తూ కరత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు హన్మాండ్ల గోవర్ధన్, గొల్లపల్లి రవీంధర్, శ్రీకోటి నీలకంఠం, సత్యానారాయణ, లింగారెడ్డి, జయాకర్, స్వామిరెడ్డి, సాయికృష్ణ, అనిల్, రాజు, లస్మయ్య పాల్గొన్నారు.

మార్కెట్‌లో రాఖీల సందడి

- పండుగ కోసం పసందైన రాఖీలు
- విభిన్న రీతులు, విభిన్న రంగులు
- కొనుగోలు చేస్తున్న మహిళలు

జగిత్యాల టౌన్: అన్నచెల్లెల అనుబంధానికి ప్రతీకగా ప్రతి యేడు రాఖీ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ నెల 7వ తేదీ సోమవారం రోజున రాఖీ పండుగ ఉండగా పండుగ కోసం విభిన్న డిజైన్‌లలో ఉన్న రాఖీల కొనుగోళ్లతో మార్కెట్‌లో సందడి కనిపిస్తోంది. జిల్లా కేంద్రంతో పాటు మెట్‌పల్లి, కోరుట్ల, ధర్మ పురి, రాయికల్, మల్యాల, కొడిమ్యాలతో పాటు అన్ని మండలాల మార్కెట్లలో మహిళలు రాఖీలు కొనుగోలు చేస్తుండటంతో పరిసర ప్రాంతాలు సందడి కనిపిస్తోంది. ప్రతి యేటా వ్యాపారులు కలకత్తా, ముంబాయి, హైదరాబాద్‌లాంటి పెద్ద పెద్ద పట్టణాల నుంచి రాఖీ లను దిగుమతి చేసుకుని ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేస్తూ రాఖీలను విక్రయిస్తున్నారు.

ఈ సారి మార్కెట్ లో నూతన ఒరవడితో రాఖీలను తయారు చేస్తున్నారు. ఫోటో స్టూడియోలలో రాఖీలపై కట్టుకునే వారి ఫోటోలతో రాఖీలు తయారు చేస్తు విక్రయిస్తున్నారు. జ్యూవెల్లరీ షాపులలో పలు రకాల ఆకృతులలో వెండి రాఖీలను సైతం విక్రయిస్తున్నారు. అంతేగాక చిన్నారులను ఆకట్టుకునేలా బాహుబాలి, స్పైడర్ మ్యాన్, చోటా బీమ్, బెన్‌టెన్, డేరెమాన్, జెర్రీ, హనుమాన్‌లాంటి



రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

వెరైటీ కార్టూన్ల రాఖీలు విక్రయి స్తున్నారు. యువత కోసం ఫ్యాన్సీ రాఖీలు, పెద్ద వారి కోసం పెద్ద పెద్ద రాఖీలు మార్కెట్‌లో సందడి చేస్తు న్నారు. చిరువ్యాపారులు తోపుడు బండ్లపై రాఖీలు పెట్టుకుని అమ్మకాలు కొనసాగిస్తున్నారు. జిల్లా కేంద్రం లోని టవర్ ప్రాంతంలో ఏవైపు చూసినా రాఖీలు వివిధ డిజైన్‌లలో దర్శనం ఇస్తున్నాయి.

ఈ యేడు రుద్రాక్ష, స్టోన్, కుందన్ మెరుపు లు, జరీ, స్పాంజీలతో తయారు చేసిన రాఖీలు మార్కెట్‌లోకి రావడంతో మహిళలు పెద్ద ఎత్తున తరలి వస్తూ రాఖీలను కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లో రాఖీలు రూ. 5నుంచి మొదలుకుని రూ. 200వరకు విలువ చే సే రాఖీలు అమ్మకాలు జరుగుతున్నాయి. అంతేగాక ప ర్యావరణానికి ఎలాంటి ఆటంకం కలుగకుండా చెట్ల ఆకులతోపాటు రకరకాల రాఖీలను విక్రయిస్తుండటం తో యువతులు వీటిపై ఆసక్తి



టవర్ వద్ద ఓ షాపులో పెట్టిన రాఖీలు

చూపిస్తూ కొనుగోలు చేస్తూ మార్కెట్లలో సందడి చేస్తున్నారు. అలాగే ఎంపీ కవిత ఇటీవల రాఖీ కట్టండి హెల్మెట్ బహూకరించండి అంటూ ఓ సరికొత్త నినాదాన్ని మార్కెట్‌లోకి తీసుకురా వడంతో యువతులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. యువతులు తన సోదరులతో పాటు తండ్రులకు ఈ సారి రాఖీతో పాటు హెల్మెట్ బహుమతిగా ఇస్తామని పలువురు యువతులు పేర్కొంటున్నారు.



చిత్రాలతో తయారు చేసిన రాఖీలు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



జమీన్ బందీ పరిష్కార పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే,

మేడిపల్లి: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వేములవాడ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం మేడిపల్లిలో హరితహరం, జమీన్ బందీ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ కథలాపూర్, మేడిపల్లి మండలాలకు 46 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు ప్రభుత్వం 195 కోట్ల మంజూరు చేసిందన్నారు. సూరమ్మ చెరువు భూ నిర్వసుతులకు పరిహారం చెల్లించామన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి 8 వేలు పారితోషకంతో రైతుల కష్టలు తీరుతాయన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి హరతహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో తమ వంతు తోడ్పాటును అందించాలన్నారు.

సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ మాట్లడుతూ భూ సమస్యలు లేకుండా చేయడానికే జమీన్ బందీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. జమీన్ బందీ ద్వారా గతంలో 3,993 దరఖాస్తు వచ్చాయని 1,150 భూ సమస్యలకు పరిష్కార పత్రలను అందజేశామన్నారు. మిగతా వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

గ్రామాల్లో గోదాముల నిర్మాణం

మార్కెఫెడ్ చైర్మన్ బాపురెడ్డి మాట్లడుతూ రైతులకు మెరుగైన సేవలందించేందుకు గ్రామాల్లో గోదాముల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు వెంకటేష్, ఎంపీడీవో హరికిషన్, జెడ్పీటీసీ పూర్ణిమ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్‌లు, టీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సహ చట్టం కింద దరఖాస్తు చేస్తే జీవనభృతి తొలగించారు

- న్యాయం చేయాలంటూ బాధితురాలు వేడికోలు

గొల్లపల్లి : తన ఇంటికి వెళ్లే పురాతన తోవను ఓ వ్యక్తి ఆక్రమించాడని దానికి సంబంధించిన వివరాలు తెలపాలంటూ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసిన పాపానికి సంబంధిత అధికారులు బీడీ కార్మికులకు అందిస్తున్న పింఛన్ లబ్ధిదారుల జాబితా నుంచి పేరును తొలగించి కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఓ బాధితురాలు తనకు న్యాయం చేయలంటూ వేడుకుంటుంది. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన నడిమెట్ల మాధవి అనే బీడీ కార్మికురాలు విలేకరుల ఎదుట తన గోడును వెళ్లబోసుకుంది. జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిఆనుకొని ఉన్న 2-114 అనే ఇంటిని కొన్ని సంవత్సరాల క్రితం ఓ వ్యక్తి నుంచి కొనుగోలు చేయగా ఇళ్లను విక్రయించిన వ్యక్తి చుట్టూ ప్రక్కల హద్దులు, తోవకు సంబంధించి వివరాలతో పాటు రిజిస్ట్రేషన్ చేశాడు. ఇంటి ప్రక్కనే ఉన్న మరో వ్యక్తి పురాతన తోవను పూర్తిగా ఆక్రమించుకోవటమే కాకుండా తోవలో అడ్డుగా పాన్‌టేలాను నిబంధనలకు విరుద్దంగా ఉంచాడని పేర్కొంది. దీని పై పంచాయతీ కార్యదర్శికి, ఈవోపీఆర్డీకి, ఎంపీడీవోకు ఫిర్యాదు చేయడంతో న్యాయం జరగకపోగా ఆక్రమణదారుడితో పాటు అధికారులు నుంచి పరోక్ష వేధింపులు మొదలయ్యాయి. దీంతో విసిగివేసారి సహ చట్టం కింద వివరాలు కావాలంటూ దరఖాస్తు చేశానని, మానవ హక్కుల కమిషన్‌ను, లోకాయుక్తను ఆశ్రయించినట్లు తెలిపింది. దీంతో అధికారులకు నోటిసులు అందాయని, అప్పటి నుంచి తన పై అధికారులు వేధింపులను మరింత పెంచారని ఆరోపించింది. మూడు నెలల క్రితం పింఛన్‌ను నిలిపివేశారని అవేదన చెందింది. తనకు తగు న్యాయం చేయాలని బాధితురాలు కోరింది.



మాధవి

మామిడి వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా మొయిన్

జగిత్యాల అగ్రికల్చర్: జగిత్యాల మండలంలోని చల్‌గల్ మామిడి మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షునిగా మొయిన్ ఎన్నికయ్యారు. మామిడి వ్యాపారుల సంఘం కార్యవర్గం రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో మొయిన్, మొసిన్‌లు పోటీ పడ్డారు. ఇందులో మొయిన్ గెలుపొందారు. అధ్యక్షునిగా ఎన్నికైనా మొయిన్‌ను మామిడి వ్యాపారులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మామిడి వ్యాపారులు, కమిషన్ ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

ధర్మపురి: ధర్మపురి కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను మండల తహసీల్దార్ నవీన్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలు, బాత్‌రూములు, కుళాయిలు, వంట గది, విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించారు. విద్యార్థులు నిత్యం నీటి సమస్య ఎదుర్కొంటున్నట్లు ఆయన గుర్తించారు. ఆ సమయంలో ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవటం వల్ల టీచర్‌ను ఆయన వివరాలు అడిగి తెలసుకున్నారు. పాఠశాలలో 122 మంది విద్యార్థులు ఉండగా వివిధ కారణాలతో ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని తెలిపారు. ఉదయం వండిన వంటలో నాణ్యత పాటించలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఆయన సూచించారు. పదో తరగతి బాలికలు టీచింగ్ గదిలోనే రాత్రి నిద్రిస్తున్నట్లు గుర్తించి వెంటనే వసతి ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఇక్కడి సమస్యల గురించి జిల్లా కలెక్టర్ శరత్‌కు నివేదిక సమర్పిస్తానని ఆయన వివరించారు.

ఆసుపత్రిలో రిమాండ్ ఖైదీ మృతి

పోలీసుల చిత్రహింసల వల్లనే మృతి చెందాడని భార్య ఆరోపణ


మృతి చెందిన వెంకటేశ్

కరీంనగర్ క్రైం : కరీంనగర్ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కడమంచి వెంకటేశ్(25) కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. వెంకటేశ్‌ను సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట పోలీసులు 25 రోజుల కిందటే అదుపులోకి తీసుకుని చిత్రహింసలకు గురి చేశారని, ఆ గాయాలతోనే అనారోగ్యంపాలుకాగా పోలీసులు, ఆసుపత్రి వైద్యులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించటంతోనే వెంకటేశ్ మృతి చెందాడని మృతుడి భార్య రేణుక, కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రితో చికిత్స పొందుతున్న సమయంలో మలద్వారం నుంచి రక్తస్రావం అయినా కూడా వైద్యులు పట్టించుకోలేదని ఆరోపించారు. బంగారం చోరీ చేశానని వెంకటేశ్‌ను చేయని నేరాలు ఒప్పుకోమని ఎల్లారెడ్డిపేట పోలీసులు తీవ్రంగా కొట్టారని వెంకటేశ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో తనతో చెప్పాడని అతడి భార్య తెలిపింది. తన భర్తను పోలీసులు చిత్రహింసలకు గురి చేసి పొట్టనపెట్టుకున్నారని వాపోయింది. ఇద్దరు చిన్న పిల్లలు సమ్మక్క(4), జంపన్న (8 నెలలు)లతో తన బతుకును బజారుపాలు చేశారని రోదించటం అందరినీ కలచి వేసింది. ఎల్లారెడ్డిపేట పోలీసులు వెంకటేశ్ అదుపులోకి తీసుకున్న విషయం తెలుసుకుని నాలుగు రోజులు అక్కడి పోలీసు ఠాణా చుట్టూ తిరిగినా వెంకటేశ్ ఆచూకీ తెలిపలేదని చివరకు ఆసుపత్రిపాలు చేసి ప్రాణాలు తీశారని ఆరోపించారు. వెంకటేశ్ మృతి వార్త తెలుసుకున్న అతడిభార్య రేణుక, ఇతర కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని కొద్దిసేపు ఆందోళన చేశారు. వేములవాడలోని బావుపేటకు చెందిన వెంకటేశ్‌ను దొంగతనం కేసులో ఎల్లారెడ్డిపేట పోలీసులు అరెస్టు చేసి జూలై 13న కరీంనగర్ జైలుకు రిమాండ్‌కు తరలించారు. రిమాండ్‌లో ఉన్న వెంకటేశ్‌కు 26న తీవ్ర జ్వరంరాగా జైలు అధికారులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న వెంకటేశ్ గురువారం రాత్రి 9:20 గంటలకు మృతి చెందాడు. మృతుడి కుటుంబం బుడగజంగాలకు చెందినవారు. ఎల్లారెడ్డిపేట ప్రాంతంలో నాలుగు చోరీ కేసుల్లో జూలై 13న రిమాండ్ చేయగా 22న గంభీరావుపేట పోలీసులు పిటివారెంట్‌పై వెంకటేశ్‌ను కోర్టులో హాజరుపరిచారు. వెంకటేశ్ తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు. వైద్యం అందిస్తుండగానే పరిస్థితి విషమించి మృతి చెందాడని కరీంనగర్ రెండవ ఠాణా సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు. కరీంనగర్ జడ్జి, ఆర్‌డీఓ సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఆటోను ఢీకొట్టిన టిప్పర్

10మందికి గాయాలు

ఇల్లంతకుంట : అతివేగంగా వచ్చిన టిప్పర్ ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టడంతో అందులో కూర్చున్న 10 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన కునవేని బాలవ్వ, కనుకవ్వ, నీరజ, తీగల భూదవ్వ, మిడిదొడ్డి ఎల్లవ్వ, రెడ్డి లక్ష్మి, నర్సవ్వ అదే గ్రామానికి చెందిన రాయమల్లు ఆటోలో పత్తిలో పనిచేయడానికి వెలుతున్నారు. అనంతగిరి సమీపంలోని కమాన్‌వద్ద ఆటోను ఆపుకున్నారు. ఇసుకను ఖాళీ చేసి వస్తున్న టిప్పర్ ఒక్కసారిగా వచ్చి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఇందులో కూర్చున్న వారు ఎగిరి రోడ్డుపై పడ్డారు. వీరిలో భూదవ్వ, రెడ్డి లక్ష్మి, ఎల్లవ్వలకు తీవ్రగాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి, మిగతావారిని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. క్షతగాత్రులను మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. గాయపడ్డ వారిని ఆదుకుంటామన్నారు.

ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొన్న ఇసుక లారీ : వ్యాన్ డ్రైవర్ మృతి


రియాజ్(ఫైల్)

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలంలో ఆగి ఉన్న వ్యాన్‌ను ఇసుక లారీ ఢీ కొన్న ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ శుక్రవారం మృతి చెందాడు. మండలంలోని దుబ్బపల్లి వద్ద ఆగి ఉన్న కోళ్ల వ్యానును గురువారం అర్ధరాత్రి ఇసుక లోడ్‌తో కరీంనగర్ వైపు వెళుతున్న ఏపీ 07 యుఏ 1188 నెంబర్‌గల లారీ వ్యానును వెనుక వైపు నుంచి ఢీ కొంది. ఈ ప్రమాదంలో కోళ్ల వ్యాను డ్రైవర్ ఎస్‌కె రియాజ్(43)మృతి చెందాడు. మంచిర్యాల జిల్లా లక్షెటిపేట నుంచి కోళ్ల కోసం సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి శివారులోని ఓ కోళ్లఫారం వద్దకు ఎస్‌కె రియాజ్ కోళ్ల వ్యాన్‌ను నిలుపుకున్నాడు. ఇసుక లారీ అతివేగంతో వచ్చి కోళ్ల వ్యానును వెనుకనుంచి ఢీ కొంది. ఈ ఘనటలో వ్యానులో స్టీరింగ్‌పై కూర్చున్న డ్రైవర్ ఎస్‌కె రియాజ్ గాయాలతో మృతిచెందాడు. మృతుడి భార్య రహేనాబేగం ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని, ఇసుక లారీ డ్రైవర్ నాగర్‌కర్నూల్‌కుచెంది కొండూరి నగేష్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని బాలికకు తీవ్ర గాయాలు

మంథని: స్థానిక గాంధీచౌక్‌లో ద్విచక్రవాహనం ఢీకొని మండలంలోని ఎక్లాపూర్ గ్రామానికి చెందిన నాంపెల్లి సుమంతి అనే బాలికకు శుక్రవారం తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో షాపింగ్ చేయడానికి గాంధీచౌక్‌లో ఆటోలో నుంచి దిగి షాపు వద్దకు వెలుతోంది. ఈ సమయంలో ముజాఫర్ అనే యువకుడు అతివేగంగా ద్విచక్ర వాహనంపై వచ్చి సుమంతిని ఢీకొట్టాడు. ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో సుమంతి కొద్ది దూరం ఎగిరి పడటంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. బాలికను హుటా హుటిన స్థానికి ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు.

బీదర్ టు జగిత్యాల.. వయా జన్నారం

● దొంగచాటుగా జగిత్యాలకు గుట్కా సరఫరా ● నలుగురి అరెస్టు, రూ.3.49 లక్షల నగదు స్వాధీనం

● రూ.2 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లతో పాటు రెండు వాహనాలు సీజ్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాలలో గుట్టు చప్పుడు కాకుండా గుట్కా వ్యాపారం సాగుతోంది. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుంచి జగిత్యాలకు రహస్యంగా గుట్కా చేరవేస్తున్నారు. వారానికి రూ.50 లక్షలు విలువ చేసే గుట్కా జగిత్యాలకు సరఫరా అవుతోంది. చాలా కాలంగా ఈ వ్యవహారం సాగుతుండగా, జిల్లా ఎస్పీ అనంత శర్మకు వచ్చిన పక్కా సమాచారం మేరకు గురువారం అర్ధరాత్రి దాడులు చేసి, నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3.49 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ.2 లక్షలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను పట్టుకోవడంతో పాటు సరఫరా చేస్తున్న రెండు వాహనాలను సీజ్ చేశారు. ఎస్పీ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్టును చూపి వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌కు చెందిన ఓ ముఠా రెండు, మూడు జిల్లాలకు గుట్కా సరఫరా చేస్తోంది. మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు ఈ ముఠా చాలా కాలంగా బీదర్ నుంచి మంచిర్యాల జిల్లా జన్నారంకు పెద్ద ఎత్తున గుట్కాను తరలిస్తున్నారు. అక్కడి నుంచి నిత్యం జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వారానికి రూ.50 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను తరలిస్తున్నారు. దీనిపై ఎస్పీకి సమాచారం రావడంతో నిఘా పెట్టారు. గురువారం జగిత్యాల జిల్లాలోని బీర్‌పూర్ మండలం చిన్న కొల్వాయికి రెండు వాహనాల్లో గుట్కా వస్తుందనే సమాచారంతో ఎస్పీ పోలీసులను అప్రమత్తం చేశారు.


నిందితుల అరెస్టు చూపిస్తున్న ఎస్పీ అనంతశర్మ

పోలీసులు చిన్న కొల్వాయికి చేరుకుని గుట్కా తరలిస్తున్న ఓ వాహనాన్ని పట్టుకున్నారు. వ్యాన్ డ్రైవర్ బానయ్యను అదుపులోకి తీసుకున్నారు. పెగడపల్లిలో ఎస్సై తనిఖీలు చేయగా, పెగడపల్లిలోని వెలకంటి శ్రీధర్ ఇంట్లో గుట్కా దించినట్లు సమాచారం రావడంతో అక్కడ తనిఖీ చేసి పెద్ద ఎత్తున గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆయనతో పాటు గుట్కా వివిధ గ్రామాలకు సరఫరా చేస్తున్న గాజుల ఆంజనేయులును అదుపులోకి తీసుకున్నారు. గ్రామ శివారులో ఉన్న షిఫ్ట్ డిజైర్ వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు బోర్లకుంట రాజ వెంకటయ్యను అదుపులోకి తీసుకున్నారు. జన్నారం నుంచి జగిత్యాల జిల్లాకు చేరవేస్తున్న జన్నారం మండలం పొన్కల్ గ్రామానికి చెందిన బోరుకాని బానయ్య(32), మునిమడుగుకు చెందిన బోర్లకుంట రాజవెంకటయ్య(33)లను అరెస్టు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. వీరి వద్ద నుంచి రూ.3 లక్షల 49 వేల 900 నగదును, రూ.2 లక్షలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని, ఏపీ 09 సీజీ 7853 నెంబర్ గల షిఫ్ట్ కారు, ఏపీ 15 బీబీ 5875 నెంబర్ గల ఓమిని వ్యాన్‌ను సీజ్ చేశామన్నారు. అలాగే గ్రామాలకు గుట్కా ప్యాకెట్లను చేరవేస్తున్న పెగడపల్లి మండలం మద్దులపల్లెకు చెందిన వెలకంటి శ్రీధర్ (36), అయిత్‌పల్లి గ్రామానికి చెందిన గాజుల ఆంజనేయులు(45)లను అరెస్టు చేశారు.

ఈ సమావేశంలో టౌన్ సీఐ ప్రకాశ్, సారంగాపూర్ ఎస్సై రణధీర్ పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభ ప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఉత్తర తెలంగాణకు జీవనాడిగా వరదకాలువ

● పౌరసరఫరాలు, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ అర్బన్: ఉత్తర తెలంగాణకు జీవనాడిగా వరదకాలువ నిలుస్తుందని పౌర సరఫరాలు, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఆర్అండ్బీ అతిథిగృహంలో శుక్రవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జడ్పీచైర్ పర్సన్ తుల ఉమ, మేయర్ రవీందర్సింగ్తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. వరదకాలువ ద్వారా ఖమ్మం, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో భూములు సస్యశ్యామలమవుతాయన్నారు. మహారాష్ట్రలో ప్రాజెక్టుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలతో ఎస్సారెస్పీకి చుక్కనీరు రావడంలేదని తెలిపారు. ఆగస్టులో కూడా నీరు వచ్చే పరిస్థితి కనపడడంలేదన్నారు. ఇంతటి భయానక కరువులో కూడా ప్రాణహిత నది ద్వారా 225 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, మేడిగడ్డ వద్ద రోజుకు 4 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుల రీడిజైన్తో నీటి లభ్యత ఉన్న మేడిగడ్డ-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తున్నామని చెప్పారు. 2018 జూలై వరకు ఈ ప్రాజెక్టులు పూర్తి చేసి గోదావరి నీటిని వరదకాలువ ద్వారా మల్లన్నసాగర్కు ఎత్తిపోతల పథకం ద్వారా తరలిస్తామన్నారు. దీనికోసం రోజుకు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు.

● రివర్స్ పంపింగ్తో ఎస్సారెస్పీకి జలకళ..

వరదకాలువ ద్వారా మూడు చోట్ల రిజర్వాయర్లు నిర్మించి రివర్స్ పంపింగ్తో ఎస్సారెస్పీని నింపడానికి సీఎం కేసీఆర్ డిజైన్ చేశారని తెలిపారు. ఇప్పటికే అనుమతులు ఇచ్చారని ఈ నెల 10న పోచంపాడులో రైతులతో భారీ సభను ఏర్పాటు చేశామన్నారు. ఈ సభకు ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులు భారీ సంఖ్యలో తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం హాజరయ్యే ఈ సభ విజయవంతం చేయడానికి జిల్లాల వారిగా కమిటీలు వేసి ఇన్చార్జ్లను నియమించామన్నారు. ప్రస్తుతం మిడ్మానేర్ ప్రాజెక్టులో 10 టీఎంసీల నీరు నిల్వ సామర్థ్యాన్ని తీసుకువచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ, ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడానికి 504 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై 1.05 లక్షలు ఖర్చు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మానేరు నదిపై రాకపోకలకు ప్రజల ఇబ్బందులను తొలగించటానికి కొయ్యూర్. సనుగులలో రెండు వంతెనలు నిర్మించామన్నారు. మూడేళ్లలో వోదురువల్లి, మంథని నియోజకవర్గంలో మరో రోండు బ్రిడ్జిలను 150 కోట్లతో నిర్మించామని తెలిపారు. 100 కోట్లతో షాభాష్పల్లి వద్ద 4 లైన్ బ్రిడ్జిని నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి దశలో ఆర్టీసీ బస్టాండ్లను 15 కోట్లతో అభివృద్ధిపరుస్తున్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్

● కనుమరుగవుతుందనే దీక్షలు..

రాజకీయంగా కాగ్రెస్ కనుమరుగవుతుందనే భయంతోనే మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధమయ్యారని ఈటల విమర్శించారు. తెలంగాణ సాధించిన తర్వాత కేసీఆర్ ప్రతి పాత జిల్లాకేంద్రంలో ఒక వైద్య కళాశాల, ఆసుపత్రి ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని నిర్ణయించారని తెలిపారు. మొదటి దశలో మహబూబ్నగర్, రెండో దశలో మెదక్ జిల్లా సిద్దిపేటలో వైద్యకళాశాలలు మంజూరు చేశారన్నారు. 2013లో కరీంనగర్లో వైద్యకళాశాల కావాలని కోరగా ఎంసీఐ బృందం పరిశీలించి ఇప్పటికే రెండు ప్రైవేట్ వైద్య కళాశాలలున్నాయని, ఒక్కో కళాశాలకు వెయ్యి పడకల ఆసుపత్రి అవసరం ఉండగా రెండువేల పడకల ఆసుపత్రికి ఇక్కడ వయోబిలిటీ లేదని నివేదిక ఇచ్చారని చెప్పారు. దాంతో అప్పటి సీఎం కిరణ్కుమార్రెడ్డి వైద్య కళాశాల ప్రతిపాదనను తిరస్కరించారని మంత్రి తెలిపారు. ఆ సమయంలోనే ధర్నా, ఆందోళన చేయాల్సిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు దీక్షలకు దిగడం సమంజసం కాదన్నారు. కరీంనగర్ పాత ఆసుపత్రి స్థలంలోనే కొత్తగా సూపర్స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తామని, ఇప్పటికే దానికి బడ్జెట్లో ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు.

● ఇన్చార్జ్ల నియామకం..

ఈ నెల 10న పోచంపాడులో నిర్వహించనున్న సీఎం సభ నిర్వహణ కమిటీలకు ఇన్చార్జ్లను నియమించామని తెలిపారు. నిజామాబాద్కు ప్రశాంత్రెడ్డి, కామారెడ్డిలో మంత్రి పోచారం శ్రీనివాస్రెడ్డి, గంప గోవర్ధన్, పెద్దపల్లి, కరీంనగర్కు మంత్రి ఈటెల రాజేందర్, జగిత్యాలకు ఎంపీ కవిత, వరంగల్కు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్రావు, నల్లా రాజేశ్వర్రెడ్డిలు వ్యవహరిస్తారని తెలిపారు. సీఎం సభ విజయవంతం కోసం ఎమ్మెల్యే, ఎంపీ, ఎమెల్సీ, జడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సమావేశంలో మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ అక్బర్హుస్సేన్, ఎంపీపీ వాసాల రమేష్, కార్పొరేటర్ వై సునీల్రావు, బండారి వేణు, నాయకులు ఎడ్ల అశోక్, చీటి రామారవు, తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు డెడ్ లైన్...

● బాధితులను ఆదుకోకపోతే నేరెళ్లను ముట్టడిస్తాం
● ఇసుక బినామీలంతా కేసీఆర్ బంధువులే..
● టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్రెడ్డి

సిరిసిల్ల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): పంద్రాగస్టులోగా బాధిత కుటుంబాలను ఆదుకోకపోతే అన్ని పక్షాలతో కలిసి నేరెళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రాంతంలో ఇసుక క్వారీ కాంట్రాక్ట్ను ముఖ్యమంత్రి చంద్రశేఖర్రావు ఆయన బంధువులకే ఇచ్చారని ఆరోపించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరెళ్ల వద్ద ఇసుక లారీలు ఢీకొని మృతి చెందిన వారి కుటుంబాలను, పోలీసుల చర్యలకు దెబ్బల పాలై బెయిల్ నుంచి విడుదలై వేములవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, వారి కుటుంబసభ్యులను రేవంత్రెడ్డితో పాటు టీడీపీ బృందం పరామర్శించింది.

ఈ సందర్భంగా రేవంత్రెడ్డి మాట్లాడుతూ నేరెళ్ల సంఘటనను పట్టించుకోలేదంటే ప్రభుత్వానికి, ఇక్కడ ఎన్నికైన శాసనసభ్యుడు కేటీఆర్కు మనసు లేదన్న సంగతి తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఇసుక బినామీలంతా కేసీఆర్ బంధువులేనని అన్నారు. కేసీఆర్ బంధువులు రాజేందర్రావు, ప్రవీణ్రావు, రంగారావు, సంతోష్రావులకే కాంట్రాక్టర్లు ఇచ్చారని ఆరోపించారు. 'సంతోష్రావు కొదురుపాకకు చెందిన వాడని, కేసీఆర్ నీడన ఉంటూ కొన్ని వందల కోట్లు సంపాదించుకుంటున్నాడని, సీఎం కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు క్వారీలు ఇచ్చాడని' తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఎంపీ బాల్కసుమన్ ఆధారాలు ఉంటే బయటపెట్టు అంటున్నాడని.. గోల్డ్ మినరల్ అనే కంపెనీలో సంతోష్రావు, ప్రవీణ్రావు, శ్రీనివాస్రావు డైరెక్టర్లుగా ఉన్నారని అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని ప్రకటించారు. రాజేందర్రావు, రంగారావు కంపెనీలకు కాంట్రాక్ట్ ఇచ్చారని మైనింగ్ కార్పొరేషన్ ద్వారా ఇసుక ఎత్తే కాంట్రాక్ట్ ముసుగులో వందల కోట్లు కొల్లగొట్టడానికి ముఖ్యమంత్రి కాంట్రాక్ట్లు ఇచ్చారని.. అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని అన్నారు. గతంలో తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులో పెట్టి బొక్కలో వేస్తామని ముఖ్యమంత్రి పదే పదే అన్నారని, ఈ రోజు అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని తన ఆరోపణలు తప్పు అయితే కేసు పెట్టి బొక్కలో వేయమని సవాల్ చేశారు. కేసీఆర్కు 48 గంటల సమయం ఇస్తున్నానని తన ఆరోపణలు తప్పు అయితే కేసు పెట్టి జైలులో పెట్టాలని అన్నారు. లేదంటే ఇసుక దోపిడీలో కేసీఆర్ బంధువులు, సడ్డకులు, కావాల్సిన వారు కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నట్లేనని భావించాల్సి వస్తుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్రెడ్డి

ప్రభుత్వం.. లారీలను కాలిస్తే ఊరుకుంటామా అని అంటోందని.. ఆ మాటలు అన్న వారిని చెప్పు తీసుకొని కొట్టాలని అన్నారు. చెప్పుకు నూనే రాసి వీపు వాసే విధంగా వాయించాలని ప్రజలకు సూచించారు.. 'ఓరి సన్నాసి.. ప్రాణం లేని లారీని తగలబెడితే ఊరుకోక 8 మంది బిడ్డలను సంసారానికి పనికి రాకుండా కొడతారా' అని మండిపడ్డారు. మనుషులను చంపిన లారీ యజమానులను, కాంట్రాక్టర్లపై కేసులు పెట్టి బట్టలు ఊడతీసి కొట్టాల్సింది పోయి అమాయకులను కిడ్నీలు పాడయ్యేలా కొట్టడం నీకు ధర్మమా అని ప్రశ్నించారు. ప్రాణంలేని ఇసుక లారీలకు ఉన్న విలువ ఆడబిడ్డల భర్తలకు లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఉద్యమ సమయంలో.. 'ఆనాడు ఆనా కొడుకు లేడు.. ఈనాడు ఉద్యమంలో ఈనా కొడుకులు లేరని' అంటున్నాడని.. కానీ ఓట్లు వేసిన ప్రజలు సచ్చిపోతే నీ కొడుకు ఎందుకు పలకరించడానికి రాలేదని ప్రశ్నించారు. ఆనా కొడుకు ఇక్కడికి రావాల్సిన బాధ్యత లేదా అని ధ్వజమెత్తారు. ఎక్కడి నుంచో వస్తే గుండెల్లో పెట్టుకొని మూడుసార్లు గెలిపించారని మంత్రిగా నీ కొడుకు కులుకుతున్నాడంటే ఈ పేదలు వేసిన ఓట్లేనని అన్నారు. హైదరాబాద్లోని ఫిల్మ్నగర్లో హీరోయిన్కు జ్వరం వచ్చిన ఉరికి ఉరికి పరామర్శిస్తావ్ కదా పేదోళ్ల భర్తలు చనిపోతే కేటీఆర్ పలకరించే పాపానా పోలేదని విమర్శించారు. దళితులను కొట్టిన ఎస్పీ, అధికారులను సస్పెండ్ చేయాలని అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు.

ఇసుక వల్ల వెయ్యి కోట్ల ఆదాయం వస్తుందంటున్న కేసీఆర్ చనిపోయిన కుటుంబాలకు రూ. 10 లక్షలు, దెబ్బలు తిన్న వారికి రూ. 5 లక్షలు చెల్లించాలని, వెయ్యి కోట్ల ఆదాయంలో కోటి రూపాయలు లెక్క కాదన్నారు. ఎవరూ పట్టించుకోరని.. ఆందోళన చెందవద్దని పేద బిడ్డలకు అండగా ఉంటామని తెలిపారు. ఆగస్టు 15లోగా పేదలను కేటీఆర్ పరామర్శించి అక్రమ కేసులు ఎత్తివే యకుంటే ఆ తర్వాత అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని నేరెళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కేసీఆర్కు పరామర్శించే సమయం లేకపోతే 108 వాహనంలో బాధితులను పిలిపించు కొని ప్రగతి పైరవీ భవన్లో న్యాయం చేయాలని అన్నారు. బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు, మాజీ మంత్రి ఎల్ రమణ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, టీడీపీ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభారాణి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అన్నమనేని నర్సింగారావు, తదితరులు పాల్గొన్నారు.

మరో పోరాటానికి జనం సిద్ధం కావాలి

● పాలకులకు బాధిత కుటుంబాల ఉసురు తగులుతుంది
● ఎస్పీని సస్పెండ్ చేయాలి
● టీడీపీ నేత మోత్కుపల్లి నర్సింహులు

వేములవాడ : రాక్షస రాజ్యంలో హింసకు వ్యతిరేకంగా పోరాటానికి జనం సిద్ధం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. నేరెళ్ల బాధితులను రేవంత్రెడ్డి తదితరులతో కలిసి శుక్రవారం వేములవాడలో పరామర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ కంటతడి పెట్టారు. నేరెళ్ల ఘటనపై సీఎం కేసీఆర్ ఐదు నిమిషాలు మనిషిగా ఆలోచించాలన్నారు. ఇసుక మాఫియా చేతుల్లో తెలంగాణ కోసం పోరాడిన దళిత, బలహీన వర్గాల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు ముఖ్యమా పేద ప్రజల ప్రాణాలు ముఖ్యమా అన్నది ప్రభుత్వం నిర్ణయించుకోవాలని, ఈ రాక్షస హింసకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీల కింద పడి ఇప్పటికి 22 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రాణాలు పోయాయన్న బాధలో ఉన్న వారిని పోలీసులు ఇంత దారుణంగా చిత్రహింసలకు గురిచేసిన సంఘటనను తన 30 ఏళ్ల ప్రజాజీవితంలో ఎన్నడూ చూడలేదని, రాక్షసుడైన ఎస్పీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాల ఉసురు కేసీఆర్ కుటుంబానికి తప్పకుండా తగులుతుందన్నారు. అధికార మదంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని, నిజాం కాలంలోనూ ఇంతటి దుస్థితి లేదన్నారు. ఆగస్టు 15లోగా బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని, సీఎం స్వయంగా బాధితులను పరామర్శించాలన్నారు. లేకుంటే అన్ని పార్టీలతో కలిసి సిరిసిల్ల గడ్డపై ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. సమావేశంలో టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, విజరమణారావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు

రైతు బజార్‌కు మోక్షం



రైతు బజార్‌లోని విక్రయ కేంద్రాలు

జగిత్యాల టౌన్: దశాబ్దాల తరబడి మూసి ఉంటున్న జగిత్యాలలోని రైతు బజార్‌కు ఎట్టకేలకు మోక్షం లభించింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగిన రైతుబజార్‌ను బల్దియాకు అప్పగిస్తూ ప్రభుత్వం ఇటీవల జీవోను జారీ చేసింది. దీంతో బల్దియా అధికారులు కూరగాయాల మార్కెట్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో కూరగాయలు విక్రయించే వారి వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. నిరుపయోగంగా మారిన రైతు బజార్‌ను జిల్లా ఏర్పాటు తర్వాత ఉపయోగంలోకి తెచ్చేందుకు అధికార యంత్రాంగం నడుం బిగించింది. రైతు బజారుకు అధికారులు మరమ్మతు చేసి ముస్తాబు చేశారు. జగిత్యాల పట్టణంలోని శ్రీరామ థియేటర్ సమీపంలో నిర్మించిన రైతు బజార్ చాలా కాలంగా నిరుపయోగంగా ఉంది. దాదాపు 21ఏళ్ల క్రితం రూ.55 లక్షలు వెచ్చించి అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించారు. నిర్మించినప్పటి నుంచి ఒక్క రోజు కూడా ఉపయోగించలేదు. పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాలకు వేదికగా మారింది. జగిత్యాల పట్టణంలో లక్షకు పైగా ఉన్న జనాభాకు టవర్ ప్రాంతంలో ఒకే ఒక్క కూరగాయల మార్కెట్ ఉంది. ప్రజలకు సౌకర్యం కల్పించాలనే ఆలోచనతో 1995లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రైతు బజార్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా పట్టణంలోని మినీ స్టేడియం అవతలి వైపున ఉన్న ప్రభుత్వ స్థలంలో రైతు బజార్ ఏర్పాటుకు నిర్ణయించింది. ప్రభుత్వం రూ.55 లక్షలు మంజూరు చేయడంతో ఆధునిక పద్ధతిలో రైతు బజార్‌ను నిర్మించారు. కూరగాయలు, చేపలు, మటన్ ఒకే చోట విక్రయించే విధంగా ఏర్పాట్లు చేశారు. రైతులకు టోకెన్లు కూడా ఇచ్చారు. 1996లో అప్పటి మంత్రి దేవేందర్ గౌడ్, పెద్దిరెడ్డి రైతు బజార్‌ను ప్రారంభించారు. మూడు రోజులు నడిచిన రైతు బజార్‌పై రాజకీయ నీడలు కమ్ముకున్నాయి. పాత మార్కెట్‌ను తరలించవద్దని కొందరు ధర్నా చేయడంతో జగిత్యాల రైతు బజార్‌కు తాళం పడింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 21 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంటోంది. పలుమార్లు నాయకులు తెరిచేందుకు ప్రయత్నించినా రాజకీయ పార్టీల భిన్నమైన నిర్ణయాలతో ఉపయోగంలోకి రాలేదు. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం వినియోగంలోకి తెచ్చేందుకు జీవో జారీ చేయడంతో కూరగాయలు విక్రయించే మహిళ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

● టవర్‌వద్ద ట్రాఫిక్‌కు తొలగనున్న ఇబ్బందులు

టవర్ ప్రాంతం నిత్యం కూరగాయల మార్కెట్‌తో పాటు వస్త్రవ్యాపార సముదాయంతో కిటకిటలాడుతుంది. దీంతో ట్రాఫిక్ సమస్య ప్రజలను ఇబ్బందుల గురిచేస్తోంది. ఇటీవల ప్రభుత్వం రైతు బజార్‌ను ప్రారంభించేందుకు జీవో జారీ చేసింది. జగిత్యాల టవర్ ప్రాంతంలో ఉన్న కూరగాయల మార్కెట్ రైతు బజార్‌కు మారనుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగనున్నాయి.

● జిల్లా ఏర్పాటుతో రైతు బజార్‌కు మహర్దశ

జగిత్యాల జిల్లా కేంద్రం కావడంతో పాటు నిరుపయోగంగా ఉన్న రైతు బజార్‌లను ఉపయోగంలోకి తేవాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. దీంతో జగిత్యాలలోని మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతు బజార్‌ను అన్ని హంగులతో మరమ్మతు చేశారు.

ఇటీవల బల్దియాకు అప్పగింత

విజయలక్ష్మి, బల్దియా చైర్ పర్సన్, జగిత్యాల



జగిత్యాలలోని రైతు బజార్‌ను ప్రభుత్వం ఇటీవలే బల్దియాకు అప్పగించింది. టవర్ వద్ద ఎవరెవరూ రోడ్లపై కూరగాయలు విక్రయిస్తున్నారనే వివరాలు సేకరించాం. దళారుల బెడద నుంచి రైతులకు విముక్తి కలిగించేందుకు తొందరలోనే రైతు బజార్‌ను వినియోగంలోకి తీసుకొస్తాం.

వెంటనే ప్రారంభించాలి..

బండారి నడిపి మల్లయ్య, రైతు సంఘం నాయకుడు, జగిత్యాల



జగిత్యాలలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న రైతు బజార్‌ను వెంటనే ప్రారంభించాలి. బల్దియా అధికారులు చొరవచూపాలి. ఇప్పటికే మహిళా రైతులు దళారుల భారిన పడి రోడ్లపై కూరగాయలు అమ్ముతున్నారు. రైతు బజార్‌లో అందరికి చోటు కల్పించాలి. ఇబ్బందులు కలుగకుండా రైతు బజార్‌ను ప్రారంభించాలి.

జగిత్యాల చుట్టూ
మూడు బైపాస్ రోడ్లు వేయాలి

● కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ కవిత వినతి

● రాష్ట్రపతి, స్పీకర్‌ను కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు



రాష్ట్రపతిని కలిసిన ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : నూతనంగా ఏర్పడిన జగిత్యాల జిల్లా కేంద్రం చుట్టూ బైపాస్ రోడ్లు వేయాలని కోరుతూ నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, కేంద్ర జాతీయ ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని శుక్రవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. జగిత్యాల పట్టణం వేగవంతంగా అభివృ ద్ధి చెందుతుందని, ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా మూడు వైపులా బైపాస్ రోడ్లు నిర్మించాలని కోరారు. ఆ ర్మూర్, మెట్‌పల్లి, కోరుట్ల మీదుగా వచ్చే వాహనాలు పుణ్య క్షేత్రమైన ధర్మపురి వైపు వెళ్లేందుకు చల్‌గల్, పొలాస వరకు బై పాస్ రోడ్డు నిర్మించాలని, ఈ రోడ్డు జాతీయ రహదారి-63గా గు ర్తింపు పొందిందన్నారు. అలాగే కోరుట్ల నుంచి వచ్చే వాహనాలు కరీంనగర్‌కు వెళ్లే విధంగా చల్‌గల్, అంతర్గాం, ధరూర్ లేదా రాజారం వరకు నిజామాబాద్-కరీంనగర్ రోడ్డును కలిపేలా మరో బైపాస్ రోడ్డును వేయాలన్నారు. జగిత్యాల, కరీంనగర్, వరంగల్ వెళ్లే రహదారికి ఇటీవలే జాతీయ రహదారి-563గా గుర్తింపు వచ్చిందని, ప్రస్తుతం ఆర్మూర్ నుంచి జగ్దల్‌పూర్‌కు వెళ్లే జాతీయ రహదారి-63 జగిత్యాల మీదుగా వెళ్తుందని, ఈ రెండు జాతీయ రహదారులను కలిపే విధంగా ధరూర్, నర్సింగాపూర్ మీదుగా పొలాస వరకు బైపాస్ రోడ్డు వేయాలని కవిత కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి నితిన్ గడ్కరీ సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలను సేకరిస్తామన్నారు. అనంతరం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సంజయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

అఖిలపక్ష కమిటీని ఢిల్లీకి తీసుకువెళ్లాలి

జగిత్యాల ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్ : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టేలా అఖిలపక్ష కమిటీని ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీకి తీసుకువెళ్లాలని జగిత్యాల ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో ఎంఆర్‌పీఎస్ జగిత్యాల మండల ఇన్‌ఛార్జి దుమాల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. శుక్రవారం దీక్షలు ఏడో రోజుకు చేరుకోగా బల్దియా చైర్ పర్సన్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పెడు తామని చెప్పి 1000రోజులైన ఎందుకు పెట్టడం లేదని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ వర్గీకరణపై ఉషామెహ్రా కమిషన్ వేసిందని వివరించారు. కార్యక్రమంలో మాజీ బల్దియా ఛైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు లక్ష్మణ్, రమేష్, లక్ష్మణ్, దుర్గయ్య, శ్రీనివాస్, రమేష్ రావు, రాజు, రవి, రాము, ముఖేష్ కన్నా, శేఖర్, రఘువీర్ గౌడ్, గంగారాం, సతీష్, లక్ష్మణ్, శ్రీనివాస్, రాజేందర్, హరీష్, చంద్రప్రకాశ్ పాల్గొన్నారు.

సబ్సిడీ గొర్రెల మార్పిడి, అమ్మకంపై నిషేధం

కలెక్టర్ ఉత్వర్వులు

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

జగిత్యాల అగ్రికల్చర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సబ్సిడీ గొర్రెల పథకంలో జరుగుతున్న అవకతవకలపై ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి ప్రభుత్వ యంత్రాంగం స్పందించింది. సబ్సిడీ గొర్రెల మార్పిడి గానీ, అమ్మకంగానీ చేయడానికి వీలు లేదని కలెక్టర్ శరత్ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గొర్రెల పెంపకం దారులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభు త్వం 75శాతం సబ్సిడీపై గొర్రెలను అంది స్తోందని, రాయితీపై పొందిన గొర్రెలను బ్రోకర్‌ల ద్వారా గొర్రెలను ఇతరులకు మార్పిడి చేయడం, విక్రయించడం చేయడం నేరమని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాంటి వారి నుంచి సంబంధిత రుసుము రికవరీ చేయ డంతోపాటు క్రిమినల్ కేసు నమోదు చేస్తా మని, చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. సోసైటీలను బ్లాక్ లిస్టులో పెట్టనున్నట్లు పేర్కొన్నారు. అక్ర మాలు జరుగకుండా ఉండేందుకు జిల్లాలోని ఆయా మండలాల పరిధిలోని ఎంపీడీఓలు, తహసీల్దార్‌లు, వెటర్నరీ డాక్టర్లు ప్రతీ 15 రోజులకు ఒకసారి రాయితీపై లబ్ధిదారులు పొం దిన గొర్రెల తనిఖీ నిర్వహించాలని ఆదేశిం చినట్లు తెలిపారు. సోసైటీల సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

కేసీఆర్..ఓ పిచ్చి తుగ్లక్

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్


● మంత్రి ఈటల రాజేందర్ రాజీనామా చేయాలని డిమాండ్



మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

మల్యాల: 'సీఎం కేసీఆర్.. ఓ పిచ్చి తుగ్లక్. కాంగ్రెస్ పార్టీని పిశాచి అంటారా. వెంటనే క్షమాపణ చెప్పాలి. అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. శుక్రవారం కొండగట్టులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మళ్లీ పాత కేసీఆర్ అవుతానంటున్నారు. అంటే గల్ఫ్ ఏజెంట్‌గా దొంగ పాస్‌పోర్టులతో అమాయకులను మోసం చేస్తారా?' అని ప్రశ్నించారు. సీఎంగా మొదటి సారి కరీంనగర్ వచ్చినప్పుడు ఎవరూ అడుగకుండానే మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారని, ఇప్పుడేమో కుదరదంటున్నారని అన్నారు. గతంలో సీమాంధ్రుల పాలనలో అభివృద్ధి జరుగకనే కరీంనగర్ వేదికగా తెలంగాణ కోసం ఉద్యమం చేపట్టారని, సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి మెడికల్ కళాశాలపై ఇచ్చిన హామీ నెరవేరకపోవడంతో అడగకుండానే కేసీఆర్ హామీ ఇచ్చారని పొన్నం గుర్తు చేశారు. మెడికల్ కాలేజీని అప్పటి సీఎం కిరణ్‌కుమార్ రిజెక్ట్ చేశారంటున్న సీఎం, తెలిసి మళ్లీ ఎందుకు హామీ ఇచ్చారని ప్రశ్నించారు. మూడేళ్ళుగా మెడికల్ కళాశాల కోసం పోరాడుతున్నామని, చివరగా ఆమరణ దీక్షకు దిగుతున్నానని తెలిపారు. దీక్షకు అనుమతి నిరాకరించడం చూస్తుంటే ప్రభుత్వం భయపడుతోందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమాలకు అనుమతి ఇవ్వకపోతే కేసీఆర్ ఇప్పుడు ఎక్కడ ఉండే వారో తెలుసుకోవాలన్నారు. పొన్నం ప్రభాకర్ తెలంగాణ కోసం మంచిగా కొట్లాడుతున్నారన్న సీఎం కళాశాల కోసం ఉద్యమిస్తే ఎందుకు అడ్డుకుంటున్నారో తెలపాలన్నారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని, మెడికల్ కళాశాలకు వెంటనే ఎన్‌వోసీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కళాశాల విషయమై సీఎంతో మాట్లాడలేని మంత్రి ఈటల రాజేందర్‌కు తన మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ శ్రీలత, కాంగ్రెస్ నాయకులు నెళ్ళ రాజేశ్వర్ రెడ్డి, రఘు, దొంగ ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, బండ శంకర్, ముత్యం శంకర్ గౌడ్, లక్ష్మణాచారి, దూస వెంకన్న, నాంపెల్లి గౌడ్, గడ్డం రాజేశం, అజయ్, మర్రి లక్ష్మణ్, భూమయ్య, రౌతు రవి తదితరులు పాల్గొన్నారు.

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..

కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall





'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

